తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం 17 మే 2026
పేజీలు : 8
Follow :

# అధికారి అహంకారం.. వ్యవస్థలకే వెక్కిరింత!

- జీతం ప్రభుత్వానిది డ్యూటీ సొంతానిదా?
- వార్తలొచ్చినా మారని పాములపాడు పశు వైద్యాధికారి లౌక్యం
- బోర్డుకే పరిమితమైన పశు వైద్యశాల రాకతో పనిలేదు, పోకతో నిమిత్తం లేదు సారు రూటే సెపరేటు



**మాదుగులపల్లి, మే 16 (జనంసాక్షి):** రాసుకోపోతే మీ ఇష్టం నా దారి నాదే అన్న రేంజ్‌లో వ్యవహరిస్తున్నారు మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామ పశు వైద్యాధికారి సదరు అధికారి సమయపాలన లేనితనంపై, బాధ్యతారాహిత్యంపై పత్రికలు ఆధారాలతో సహా గుట్టు రట్టు చేసినా ఆయన నైజం మాత్రం మారడం లేదు పత్రికా వార్తలను కనీసం కేర్ చేయకుండా, వ్యవస్థలను వెక్కిరిస్తూ నా ఇష్టం నన్నెవరు ఏం చేయలేరు అనే అహంకార ధోరణిని ప్రదర్శిస్తుండటంపై స్థానిక పాడి రైతులు అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు

**సమయం ఆయనది**

**నిబంధనలు ఎవరివో?**

పాములపాడు పశు వైద్యశాలకు ఒక టైమింగ్ అంటూ ఉందా? అనే అనుమానం కలగక మానదు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆసుపత్రి నడవాల్సింది పోయి, సదరు అధికారి సొంత నిబంధనల ప్రకారం నడుస్తోంది ఉదయం ఎప్పుడు వస్తారో ఎవరికీ తెలియదు మధ్యాహ్నం కాకముందే సీటు ఖాళీ చేసి జారుకోవడం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది పత్రికల్లో వార్తలు వచ్చిన తర్వాతైనా కాస్త పద్ధతి మార్చుకుంటారని ఆశించిన ప్రజలకు, తన పాత పంథానే చూపిస్తూ సదరు అధికారి సవాల్ విసురుతున్నారు మండల కేంద్రానికి గ్రామం దూరంగా ఉండటాన్ని ఆయన పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

**పశువుల ప్రాణాలంటే అంత చులకనా?**

లక్షల రూపాయలు వెచ్చించి, అప్పులు తెచ్చి కొనుగోలు చేసిన పాడి పశువులకు చిన్నపాటి జబ్బు చేసినా అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి తోలుకొస్తే అక్కడ బోర్డు తప్ప మనుషులు కనిపించని దుస్థితి నెలకొంది ఫోన్ చేస్తే రారు ఆసుపత్రికి వస్తే దొరకరు ఇదెక్కడి చోద్యమని గ్రామస్తులు మండిపడుతున్నారు ప్రభుత్వ ఖజానా నుంచి నెలకు వేలాది రూపాయల జీతం తీసుకుంటూ, ప్రజలకు సేవ చేయడంలో ఇంతటి నిర్లక్ష్యమా? అని రైతాంగం తీవ్ర అసహనంతో ఊగిపోతోంది

**ఉన్నతాధికారుల కళ్ళు మూతల వెనుక మర్మమేంటి?**

పత్రికల్లో స్పష్టమైన ఆధారాలతో, ప్రజల గొంతుకగా వార్తలు వచ్చినా జిల్లా పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు ఎందుకు మౌన ముద్ర దాల్చారు? సదరు అధికారి వెనుక ఏ రాజకీయ పెద్దల హస్తం ఉంది? అందుకే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారా? అనే ప్రశ్నలు క్షేత్రస్థాయిలో జోరుగా వినిపిస్తున్నాయి ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు నిద్ర మత్తు వీడి, పాములపాడు పశు వైద్యశాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, సదరు అధికారి బయోమెట్రిక్ హాజరును క్షుణ్ణంగా తనిఖీ చేసి తక్షణమే విధులనుంచి తప్పించాలని డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో పాడి రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

## ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### కలెక్టర్ చంద్ర శేఖర్

**నల్లగొండ ప్రతినిధి,మే 16,(జనంసాక్షి):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం లో భాగంగా ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అధికారు లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఈఆర్వోలు, అసెంబ్లీ నియోజక వర్గాల హెడ్‌క్వార్టర్ తహసిల్దారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా బీఎల్ఓలు లేని ప్రాంతా ల్లో వెంటనే బీఎల్ఓలను నియమించాలని సూచిం చారు. అలాగే ఎక్కడైనా సూపర్వైజర్లు ఖాళీగా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. సర్ షెడ్యూల్ ప్రారంభమయ్యేలోగా ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, సమావేశ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశిం చారు. అదేవిధంగా సాదా బైనామా ప్రక్రియను వేగ వంతం చేయాలని, భూ భారతి దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, సర్‌కు సంబంధించిన షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ముఖ్యులు, ప్రముఖ ఓటర్ల మ్యాపింగ్ ను మరోసారి తనిఖీ చేయాలని, ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, వెంకటేశ్వర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల హెడ్‌క్వార్టర్ తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.





## 2028లో బీసీలదే అధికారం

జూలై 12న హైదరాబాదులో బీసీల రాజకీయ ప్లీనరీ
రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ సమాజంలో చైతన్యం
జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

వార్తా లోపలి పేజీలో



## ప్రయాణికుల ఇబ్బందులు తొలగించడమే ధ్యేయం

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి రవాణా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హామీ**



**భువనగిరి, మే16 (జనంసాక్షి)** భువనగిరి మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన నలుగురు కో-ఆప్షన్ సభ్యులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఎమ్మెల్యేతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నుంచి భువనగిరి, యాదగిరిగుట్ట వైపు రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సులను పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్ల వద్ద ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రయాణికుల ఇబ్బందులు తగ్గుతాయని వివరించారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో బస్సు షెల్టర్లు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, నల్లగొండ రీజినల్ మేనేజర్, యాదగిరిగుట్ట డిపో మేనేజర్లతో ఫోన్‌లో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే భువనగిరి బస్టాండ్ పునర్నిర్మాణం చేపట్టాలని కోరగా, ఆధునిక సౌకర్యాలతో కొత్త బస్ స్టాండ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వెంకటేష్ నాయక్, కో-ఆప్షన్ సభ్యులు పల్లెర్ల యాదగిరి, సుజాయ్ అలీ కౌసర్, బడుగు విజయ శంకర్, బట్టు వరలక్ష్మి ప్రేమ్, మెడబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్ల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

## బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి



**కోదాడ,( జనంసాక్షి):** ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక రైతులను నట్టేట ముంచిందని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి విమర్శించారు. శనివారం అల్వాల పురం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకైనా రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేశారా అని ప్రశ్నించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలపై ఎక్కడైనా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.?రుణమాఫీ కాకపోవడం వల్ల బ్యాంకుల అప్పులు పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొత్త రుణాలు రాక ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీని కూడా ప్రభుత్వం విస్మరించిందని మండిపడ్డారు. రైతులు పండించిన చివర గింజ వరకు కేంద్ర ప్రభుత్వం డబ్బులు చెల్లించేందుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యంతో మిల్లర్లు, అధికారులు కలిసి కుమ్మక్కయి రైతులను నట్టేట ముంచారన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయాలని,రాబోయే వానాకాలం సీజన్ నుండి నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అగ్రికల్చర్ ఆఫీసర్లు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. అన్ని రకాల పంటలకు మద్దతు ధర పెంచినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మామిడి తోటలను పరిశీలించారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి అశోక్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెలివోలు చిట్టిబాబు, సీనియర్ నాయకులు కనగాల వెంకటరామయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, యడ్లపల్లి రామారావు, వెంకట నరసయ్య, గోదేశీ లక్ష్మణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు..



## బుసిరెడ్డి పుల్లమ్మ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ సిఎల్పి నేత జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**నాగార్జునసాగర్ మే 16 (జనంసాక్షి)** నాగార్జునసాగర్ నియోజకవర్గం, కొంపల్లి గ్రామ వాస్తవ్యులు బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తల్లి బుసిరెడ్డి పుల్లమ్మ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు మాజీ సిఎల్పి నేత జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, అనంతరం పాండురంగారెడ్డి ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పి వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి,మున్సిపల్ ఛైర్మెన్ చింతల చంద్రారెడ్డి,కాంగ్రెస్ యువనాయకులు గడ్డంపల్లి వినయ్ రెడ్డి, కాంగ్రెస్ యువనాయకులు వల్లబ్ రెడ్డి,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# గోదావరి వరద బాధితులకు తక్షణమే ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

## రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన




**బూర్గంపహాడ్ మే 16 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బుర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం 437/1 రెవెన్యూ భూమిని బయటకు తీసి జాయింట్ సర్వే చేసి గోదావరి వరద బాధితులందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు బొర్రా ఆనంద్, జిల్లా కార్యదర్శి డి.పున్నంచంద్లు డిమాండ్ చేశారు. శనివారం । బూర్గంపహాడ్ మండల కేంద్రంలో నాయకులు ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ సంఘటన), గోదావరి పోరాట కమిటీ వరద బాధితులతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించి డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 నుంచి ఈ పోరాట కమిటీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు కోసం పోరాటం చేస్తుందని ఈ విషయంలో మండల, జిల్లా స్థాయి అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా గోదావరి ముంపునకు గురవుతూ ఇళు ,, వాకిళ్లు కోల్పోతున్నామని వరదబాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వరద ముంపు బాధితులను ఆదుకుని ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్త్రీ సంఘటన మహిళా కార్యకర్తలు, తోలెం మమతక్క, కుంజా సోమమ్మ, సూరక్క, వెంకటేశ్వర్లు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్,డీజిల్,సిఎన్జీ ధరలను తగ్గించాలి



**వలిగొండ, మే 16 (జనంసాక్షి)** కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్, సి ఏంజి పై పెంచిన దరలు తగ్గించాలని సీపీయం మండల కార్యదర్శి సర్వంగి స్వామి అన్నారు. శనివారం కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలకు వ్యతిరేకంగా స్థానిక మెయిన్ రోడ్డుపై సీపీఎం, సీపీఐ క్షలిసి ధర్నా చేపట్టి మాట్లాడుతూ కేంద్రంలో కొనసాగుతున్న ఎన్ డి ఎ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంట గాస్ పై దర్శలు పెంచి పెను భారం మోపుతున్నారని, 5 రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన అనంతరం పెంచి నియంతృత్వ విదానాలకు నిదర్శనం అని అన్నారు. ధరలకు పెరుగుదలతో పేదలకు పెను భారం మోపుతున్నారని వెంటనే పెంచిన ధరలు తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోసి పి ఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, మెరుగు వెంకటేశం,ఎల్లంకి మహేష్, దుబ్బ లింగం, సల్వాద్రి రవీందర్,వేముల నాగరాజు,శీలం ఇందిర,కొండూరు సత్తయ్య,వేముల లక్ష్మయ్య,చొప్పరి వెంకటేశం,మైసోల్ల నరేందర్,యాదయ్య, గుండెగాని నాగరాజు,ఎల్లంకి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చండూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం..

## చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

## మన ప్రాంతం - మన బాధ్యత' 10 అంశాల బ్రోచర్ విడుదల



**చండూరు, మే 16 (జనంసాక్షి)** చండూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం నాడు ఆయన మున్సిపాలిటీ పాలకవర్గం మరియు మున్సిపల్ కమిషనర్ మల్లేశంతో కలిసి శనివారం నాడు 10 అంశాలతో కూడుకున్న " మన ప్రాంతం- మన బాధ్యత" అనే బ్రోచర్లను మున్సిపాలిటీ కార్యాలయం నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ... మన ఇంటి నుండి ప్రారంభమైన చిన్నచిన్న అడుగులు... చండూరు మున్సిపాలిటీకి పెద్ద మార్పు అవుతుందని అన్నారు. ప్రజలందరూ బాధ్యతతో మెలగాలని, చండూరు పరిశుభ్రత మరియు అభివృద్ధికై 10 అంశాలను ఈ బ్రోచర్లో వివరించామని, ఇందులో చెప్పిన విధంగా చండూరు అభివృద్ధికై మున్సిపాలిటీలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు. మెయిన్ రోడ్డు మీద ఫ్లెక్సీలు ఉండకూడదని, రోడ్డుకిరువైపులా డ్రైనేజీకి బయటి భాగాల్లోనే ఫ్లెక్సీలుపెట్టాలని తెలిపారు. మెయిన్ రోడ్లపై చెత్తను పోయరాదని, చెత్తబుట్టలను వాడి మున్సిపాలిటీ చెత్తను సేకరించే వాహనాలు వచ్చినప్పుడు వేయాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో పందులు ఉండకుండా చర్యలు ప్రారంభమయ్యాయని, పెంపకం దారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చామని తెలిపారు. మెయిన్ రోడ్లపై వ్యాపారం నిర్వహించే తోపుదు బండ్లు డ్రైనేజీ బయట భాగంలో పెట్టుకోవాలని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, వృధాగా ఎక్కడైనా నీరు పోతే మున్సిపాలిటీకి తెలియపరచాలని తెలిపారు. ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరగకుండా ప్లాట్ల యజమానులు చూసుకోవాలన్నారు. ప్లాస్టిక్ ను వాడకుండా కాగితము మరియు బట్ట సంచులను వాడాలని తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న గృహములకు అనుమతిని తీసుకోవాలని, ఇంటి పన్ను చెల్లించాలని, దుకాణం దారులు ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలన్నారు. ప్రజలను చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. వీటితోపాటు ప్రజలు సెల్ ఫోన్ లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, డ్రగ్స్ ఎవరైనా వాడుతున్నారని తెలిసే తెలిస్తే పోలీసులకు తెలపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని పైన తెలుపబడిన అన్ని అంశాలతో ఉన్న బ్రోచర్లను విడుదల చేసి ప్రజలను చైతన్యపరుస్తున్నామని తెలిపారు. వీటన్నింటిని చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం విజయవంతం చేయుటకు కంకణ బద్ధులై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే పరిశుభ్రతలో భాగంగా చండూరులోని అన్ని డ్రైనేజీల్లో ప్రతినెలా బ్లీచింగ్ చల్లిస్తున్నామని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయిస్తున్నామని, ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయిస్తున్నామని, మున్సిపాలిటీలోని అన్ని కాలనీలలో మంచినీటిని అందిస్తున్నామని, త్వరలోనే సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, మున్సిపాలిటీని అభివృద్ధిలో పయనింపజేస్తూ, ప్రజల మనలను పొందుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కమిషనర్ మల్లేశం, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, బుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మా వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, కోఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, మొగుదాల వెంకన్న, షరీఫ్, సాయిరాం, అరవింద్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

## సమాజంతో మమేకమై డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం

### డాక్టర్ వినయ్ కుమార్



**మునగాల, మే 16(జనంసాక్షి):** జాతీయ డెంగ్యూ నివారణ దే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల ఆధ్వర్యంలో శని వారం ర్యాలీ, అవగాహన కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ, సమాజంతో మమేకమై డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం అనే నినాదం తో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశ కార్యకర్తలకు, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. డెంగ్యూ వైరస్ వ్యాధిని హాని కలిగించే ఎడిస్ ఇజాప్టై (టైగర్)దోమ మన ఇంటి పరిసరాలలో చిన్న చిన్న పాత్రలలో స్థావరం ఏర్పాటు చేసుకొని పగటి పూట కుట్టడం జరుగుతుందని తెలిపారు. వారానికి ఒక సారి ఇంటి పరిసరాల్లో లార్వా (తోక పురుగులు) లేకుండా చేసుకోవాలని, దోమ తెరలు వాడాలని, కిటికీలకు జాలిలు బిగించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ సునీత, ఫార్మసీ ఆఫీసర్ శాంతయ్య, ల్యాబ్ టెక్నీషియన్ ఫణీంద్ర, ఆశా కార్యకర్తలు జ్యోతి రమణ పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతలో ఉపాధి హామీల కూలీల ఆరోగ్యమే మా ప్రాధాన్యం

○ కొత్తగూడెం గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య



**సంస్థాన్ నారాయణపురం. మే 16 (జనంసాక్షి):**
సంస్థాన్ నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ కూలీల పని వద్దకు వెళ్లి ఎండ తీవ్రతతో కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, కొత్తగూడెం గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య, పంచాయతీ సెక్రటరీ సంతోష, తో కలిసి ఓ ఆర్ ఎస్, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పెరుగుతున్న ఎండల తీవ్రత వల్ల కూలీలు డీహైడ్రేషన్ సమస్యలకు గురికాకుండా ఉండేందుకు ఓ ఆర్ ఎస్ వినియోగం ఎంతో అవసరమని తెలిపారు. కూలీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైనప్పుడు వైద్య సలహాలు తీసుకోవాలని, సూచించారు. ఆరోగ్య శాఖ అధికారులు కూడా కూలీలకు ఎండకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తగినంత నీరు త్రాగడం, విశ్రాంతి తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని. గ్రామ అభివృద్ధి మాత్రమే కాకుండా, ప్రజల ఆరోగ్యం కూడా తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని, సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ రాచకొండ నాగమణి, ఫీల్డ్ అసిస్టెంట్ కోడూరు రాములు, తదితరులు పాల్గొన్నారు.




## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ నిషేధించాలని జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశులు అన్నారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా ఆ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి కళాశాల ఆవరణలోని ప్లాస్టిక్ పదార్థాలను వేరు చేసి విద్యార్థులకు వాటి వినియోగం పట్ల కలిగే అనర్థాలను వివరించారు. ప్రస్తుతం ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేయాలని సూచించారు. ప్లాస్టిక్ వాడటం వలన భూగర్భ జలాలు, వాటిని డిస్పోస్ చేసే క్రమంలో వెలువడే పొగతో వాతావరణం కలుషితమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు మధుసూదన్, సృజన, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## పంట పొలాలకు పెట్టిన నిప్పుకు మంటలు చెలరేగి ద్విచక్ర వాహనం దగ్ధం

**పెనుబల్లి, మే 16(జనంసాక్షి)**
రైతులు తమపంట పొలాలకు పెట్టిన నిప్పు కారణంగా మంటలు చెలరేగి రోడ్డు పక్కన ఉన్న ద్విచక్ర వాహనానికి మంటలు అంటుకొని దగ్ధమైన సంఘటనశనివారం పెనుబల్లిలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం పెనుబల్లి గంగాదేవిపాడు గ్రామాల మధ్య బ్రిడ్జి సమీపంలో ఈ సంఘటన జరిగింది. సాధారణంగా రైతులు తమ పంట పొలాల్లోని మిగిలిపోయిన గడ్డికి జూన్ నెలతొలకరి ప్రారంభంలో నిప్పు పెట్టి తగలబెడతారు. ఆ సమయంలో వాతావరణం చల్లబడి ఉండటం వల్ల ఎటువంటి ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉండవు. కానీ కొందరు రైతులు మే నెలలోనే ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో వరి పొలాల్లో నిప్పు పెట్టడం వల్ల మేతమేస్తున్న పశువులు కి ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉంటాయి, అప్పుడప్పుడు రహదారుల పక్కనే ఉన్న వాహనాలకుఇలాంటి అగ్ని ప్రమాదాలు కూడాకూడా జరుగుతూ ఉంటాయి. పంట పొలాలకు నిప్పు పెట్టడం మంచిది కాదంటున్న వ్యవసాయ అధికారులు నిప్పు పెట్టడం వల్ల భూమి సారవంతాన్ని మెరుగుపరిచే ఎర్రలు వంటి క్రిమి కీటకాలు నశించిపోతాయని వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు.

## వడ్డెర కులస్తులు హాజరై విజయవంతం చేయాలి

- నేడు హైదరాబాద్ లో శాంతియుత ధర్నా
- పిలుపునిచ్చిన గోగుల లక్ష్మణ్



**మునగాల, మే 16 (జనంసాక్షి):**
వడ్డెర కుల అభివృద్ధిలో భాగస్వాములై నిరంతరం కృషి చేసిన వడ్డెర సంఘ నాయకులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడాన్ని నిరసిస్తూ తెలంగాణ వడ్డెర సంఘం, చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు భావితరాల వడ్డెర బిడ్డల భవిష్యత్తు కోసం నేడు ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ట్యాంక్‌బండ్ కింద ఉన్న ధర్నా చౌక్ వద్ద శాంతియుత ధర్నా నిర్వహించనున్నట్లు వడ్డెర సంఘం మండల నాయకులు గోగుల లక్ష్మణ్ శనివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ మండల పరిధిలోని వడ్డెర కులస్తులు, వడ్డెర సంఘ నాయకులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




## రాబోయే కాలం కృత్రిమ మేధస్సుదే

**ఖమ్మం, మే 16( జనంసాక్షి)**
సాంకేతికత వేగంగా మారిపోతున్న తరుణంలో రాబోయే కాలంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తుందని సీబిఐటి కళాశాల కంప్యూటర్ విభాగాధిపతి డా.వి.సుదర్శన్ అన్నారు. శనివారం నాడు ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాల ఆరవ రోజు కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో "కృత్రిమ మేధస్సు సాధనాలు మరియు వాటి వినియోగం" అనే అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన నిర్వహించిన విస్తృతోపన్యాసంలో ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏ.ఐ ప్రభావ తీరు తెన్నులను విద్యార్థులకు, అధ్యాపకులకువివరించారు ,, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలపైవివరించారు విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుని సమాజ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఎ.ఎల్.ఎన్. శాస్త్రిడా. శ్రీనివాస్. కోఆర్డినేటర్ డా. సునంద, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. కె. నాగేశ్వరరావు, గణిత విభాగాధిపతిపల్లా శ్రీ నివాస్. విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహణ



**చంద్రుగొండ, మే 16 (జనంసాక్షి):**
చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగ్యూ నివారణపై శ్లోగన్లు ప్రదర్శిస్తూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి. హరికృష్ణ మాట్లాడుతూ డెంగ్యూ దోమ చిన్నదైనా, అది కలిగించే ప్రమాదం చాలా పెద్దదని తెలిపారు. డెంగ్యూ దోమ కుట్టడం వల్ల వచ్చే జ్వరం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రైడే"గా పాటిస్తూ గ్రామాల్లో నిల్వ నీటిని తొలగించడం, నీటి పాత్రలను శుభ్రపరచడం, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు ఎస్. పూర్ణారావు, పి. విజయశ్రీ, సిస్టర్లు, ఆశా కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్, మేల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## రోగుల పట్ల వైద్య సిబ్బంది ప్రేమ పూర్వకంగా వ్యవహరించాలి

### జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండి గౌస్ పాషా

**తుంగతుర్తి, మే 15,(జనం సాక్షి)**
ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది మానవత్వంతో ప్రేమ పూర్వకంగా వ్యవహరిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని తుంగతుర్తి జూనియర్ కోర్టు సివిల్ జడ్జి ఎండి గౌస్ పాషా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో పాల్గొని మాట్లాడారు. మానవసేవయే మాధవ సేవ అని రోగులకు వైద్య సేవలు అందిస్తే భగవంతుడికి అందించినట్లేనని అన్నారు, వైద్య సేవల కోసం వచ్చే రోగులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన సలహాలు సూచనలను వారికి వివరించాలని తెలిపారు. రోగుల యొక్క వివరాలను గోప్యంగా ఉంచాలని వారి యొక్క మానవ విలువలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. వైద్య సేవలు అందించే సమయంలో ఎవరైనా విధులకు ఆటంకం కలిగిస్తే చట్టాలు ఉన్నాయి అని వైద్య సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి వస్తే పరిష్కరిస్తామని తెలిపారు. అంతకుముందు ఆస్పత్రిలోని ఓపి రిజిస్టర్ పరిశీలించి, గదులను కలియ తిరుగుతూ మందులు, పరీక్ష ల్యాబ్ ను పరిశీలించి స్వయంగా రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనేపర్తి జ్ఞాన సుందర్, తుంగతుర్తి ఇన్చార్జి సీఐ నాగేశ్వరరావు, ఎస్సై క్రాంతి కుమార్, న్యాయవాదులు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీసీ లైజన్ అధికారిగా ఎస్ ఓ టు జి ఎం శ్రీనివాసచారి



**మణుగూరు, మే 16 (జనంసాక్షి);**
మణుగూరు ఏరియాకు బి సి లైజన్ అధికారిగా నియమితులైన ఎస్ ఓ టు జి ఎం శ్రీనివాస చారి కి మణుగూరు సింగరేణి ఏరియా బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఆధ్వర్యంలో శనివారం జీఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో భాగంగా అసోసియేషన్ అధ్యక్షులు సాయిల సురేష్ జనరల్ సెక్రటరీ ఇందూరి శంకర్, బీసీ ఉద్యోగులందరూ శ్రీనివాస చారి ని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస చారి మాట్లాడుతూ, ముందుగా అందరికీ ధన్యవాదములు బీసీ లైజన్ ఆఫీసర్‌గా తనపై అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, బీసీ ఉద్యోగులకు అండగా నిలుస్తానని అన్నారు.మణుగూరు ఏరియాలోని బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని, బీసీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు. బీసీ ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ అభ్యున్నతికి సమిష్టిగా కృషి చేయాలని కోరగా కచ్చితంగా అంతే సహకారాలతో సలహాలతో ముందుకు వెళ్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఇందూరి శంకర్మణుగూరు ఏరియా బీసీ నాయకులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ రేట్లను తగ్గించాలి




**ఖమ్మం, మే 16(జనంసాక్షి)**
కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం పడే విధంగా పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచారని సిపి ఐ ( ఎంఎల్) మాస్ లైన్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది ఈరోజు ఖమ్మం నగరంలోని నాలుగో డివిజన్లో టియుసిఐ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. అనంతరం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం వరుసగా పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచడం వల్ల కార్మికులకు మధ్యతరగతీ కుటుంబాల పై ఆర్థిక భారం పడుతుంది.రవాణా రంగంపై వీటి ప్రభావం వల్ల నిత్యవసర వస్తువు ధరలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని వారన్నారు దేశంలో ప్రజలందరికీ పొదుపు సూత్రాలు చెప్పినటువంటి నరేంద్ర మోడీ ఆచరణలు మాత్రం వాటి వ్యతిరేకంగా పనిచేస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచడం అంటే ఆదాని అంబానీ ఆస్తులను పెంచడం తప్ప మరొకరు కాదని వారి విమర్శించారు ఇప్పటికైనా పెంచిన పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను ప్రజాస్వామ్యవాదులు కలుపుకొని ఐక్య పోరాట నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.

# రేవంత్ నిర్ణయం చట్టరీత్యా సరైంది కాదు: మహమ్మద్ జహీర్ అలీ



**ఖమ్మం మే 16 (జనంసాక్షి)**
1969లో తెలంగాణ ప్రజల హక్కుల కోసం తొలి ఉద్యమం ప్రారంభించిన ఖమ్మం ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించకపోవడం, ప్రాధాన్యత ఇవ్వకపోవటానికి, మూర్ఖులుగా భావిస్తోందా? అనే భావన వ్యక్తం అవుతుందని, తెలంగాణ తొలి ఉద్యమకారులు, ప్రముఖ న్యాయవాది మహమ్మద్ జహీర్ అలీ తన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడు డాక్టర్ కేశవరావు గానీ, నామినేట్ అయిన మిగతా ఐదుగురు సభ్యులు గానీ పుట్టలేదు, 'ఆంధ్ర దొపిడి రాజ్యం దొంగల రాజ్యం'కు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజల కోసం పోరాడటానికి కళ్ళు కూడా తెరవలేదు. ఇప్పుడు తెలంగాణ ప్రజలు, చైర్మన్‌గా, ప్రభుత్వ సలహాదారుల బృందంలో సభ్యులుగా అవ్వడానికి అర్హత కొలమానం ఏమిటని అడుగుతున్నారు. రేవంత్ తీసుకున్న నిర్ణయం చట్టరీత్యా సరైనది కాదు. ఇది తెలంగాణ ప్రజల హక్కుల కోసం నిజంగా పోరాడిన యోధులకు, అవమానకర నిర్ణయమని, ముఖ్యంగా గత 55 ఏళ్ల ఉద్యమంలో మరణించి, న్యాయంపై ఆశతో బ్రతికి ఉన్న 350 మంది యువ కార్యకర్తలకు అన్యాయం చేస్తోంది. తెలంగాణ పాలక ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను మేము ఇకపై సహించబోము. తెలంగాణలోని అధికార వర్గాలకు ఇది చివరి హెచ్చరికగా భావించాలని, జహీర్ అలీ ప్రకటనలో తెలిపారు.

గృహ వినియోగ గ్యాస్ వాణిజ్య అవసరాలకు మళ్లిస్తే

# చట్టపరమైన చర్యలు

- ❍బ్లాక్ మార్కెట్‌పై ప్రత్యేక నిఘా ?
- ❍ఆకస్మిక తనిఖీలకు పోలీస్ బృందాలు సిద్ధం
- ❍అత్యావశ్యక వస్తువుల చట్టం కింద క్రిమినల్ కేసులు
- ❍ వైరా ఏసీపీ కార్యాలయం వెల్లడి



**వైరా జనంసాక్షి :**
మే 16న ఇటీవల అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో గ్యాస్ సరఫరాలో అంతరాయం కలగవచ్చని ప్రభుత్వం భావించి, రాష్ట్రవ్యాప్తంగా గృహ వినియోగ ఎల్‌పిజి సిలిండర్ల సరఫరాను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. గృహ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరఫరా వ్యవస్థను కట్టుదిట్టంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొన్నిచోట్ల గృహ వినియోగానికి మాత్రమే కేటాయించిన ఎల్‌పిజి సిలిండర్లను వాణిజ్య అవసరాలకు (హోటళ్ళు, టిఫిన్ సెంటర్లు, క్యాటరింగ్ యూనిట్లు, ఇతర వ్యాపార సంస్థలు) ఉపయోగిస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఈ విధమైన చర్యలు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉండటమే కాకుండా, సాధారణ గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత ఏర్పడే పరిస్థితులను సృష్టిస్తాయి. ఎక్కడైనా గృహ సిలిండర్లను అక్రమంగా వాణిజ్య అవసరాలకు తరలిస్తున్నా లేదా వాడుతున్నా, వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో గానీ సమాచారం అందించాల్సిందిగా కోరడమైనది. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయి.సాధారణ గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేకుండా ప్రభుత్వానికి, పోలీసు శాఖకు ప్రజలందరూ సహకరించవలసిందిగా అభ్యర్థన.

# దళితరత్న కోటపాటి రుక్మారావు కి ఘన సన్మానం



ఖమ్మం, (జనంసాక్షి) :
టీఎన్జీవోస్ ఇరిగేషన్ మెయింటెనెన్స్ ఫోరం ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్టల్స్ పురోగతిలో, సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న దళితరత్న, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ని ఆత్మీయంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫోరం నాయకులు మాట్లాడుతూ, రుక్మారావు హాస్టల్ విద్యార్థుల అభ్యున్నతి, ఎస్సీ సామాజిక వర్గాల సంక్షేమం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సామాజిక చైతన్య కార్యక్రమాల్లో విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. సేవాభావం, నిబద్ధత, సంఘటిత చైతన్యంతో ఆయన కొనసాగిస్తున్న సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, ఉద్యోగులు సంఘటిత శక్తితోనే తమ హక్కులను సాధించుకోగలరని తెలిపారు. యూనియన్ వ్యవస్థ ఉద్యోగులకు కన్నతల్లి వంటిదని, ప్రతి ఉద్యోగి సంఘం పట్ల ప్రేమాభిమానాలతో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తనకు ఘన సన్మానం నిర్వహించిన నిర్వాహకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి.ఈ. రాంబాబు , టీఎన్జీవోస్ ఇరిగేషన్ మెయింటెనెన్స్ ఫోరం అధ్యక్షులు బి. రమణారెడ్డి, కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి ఈశ్వర్ బహదూర్, నాయకులు సురేష్, మల్లారెడ్డి, ప్రముఖ జర్నలిస్ట్ చిర్రా రవి, ఇతర నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బండి భగీరద్ ను అరెస్టు చేసి శిక్షించాలి

## సిపిఐ(ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్



**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఇటీవల ఒక మైనర్ బాలికకు మద్యం తాగించి హత్యాచారానికి పాల్పడ్డ బండి భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. శనివారం ఖానాపురం హవేలీ మండలం కమిటీ సమావేశం లో వై విక్రం పాల్గొని మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరద్ తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇలాంటి నీచానికి పాల్పడటం సిగ్గుచేటు అని ఈ ఘటనను యావత్తు దేశ ప్రజలందరూ ఖండిస్తున్నా కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు అయినా లేదని వై విక్రమ్ విమర్శించారు. బండి సంజయ్ భావోద్వేగ ప్రసంగాల ద్వారా కొడుకు క్రూరుడుగా మారడని, బండి సంజయ్ ప్రసంగాల్లో కూల్చటం, చీల్చడం,తొక్కడం, చంపడం, శివాలు శవాలు అని రెచ్చగొట్టే మాటలు మాట్లాడటం వల్ల కుమారుడు కూడా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ నేను ఏ నేరం చేసిన నన్ను ఎవరు ఏమి చేయలేదు అహంకారంతో తన తండ్రి తన వెనుక ఉన్నాడని భరోసాతో నన్ను కాపాడుతాడు అని నమ్మకంతో ఇలాంటి నిజమైన పనులకు ఒడిగడుతున్నాడని గతంలో కూడా తన తోటి విద్యార్థుల పై అరాచకంగా దాడి చేసిన ఘటనలు కూడా మన ముందున్నాయని అప్పుడే అతనిపై చర్య తీసుకుని ఉంటే ఇప్పుడు ఈ నేరానికి పాల్పడి ఉండేవాడు కాదని ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం అతనిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలని లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వం అతన్ని పదవి నుంచి తొలగించాలని వై విక్రమ్ డిమాండ్ చేశారు. మహిళల పట్ల బిజెపి పార్టీ ఎంత చులకన భావంతో ఉన్నదో ఎంత లెక్కలేనితనంతో ఉన్నదో అనేక ఘటనలు రుజువు చేస్తున్నాయని బిజెపి నాయకులు ఒక్కొక్కలుగా మహిళలపై విరుచుకుపడుతున్నారని మహిళలకు చదివు ఎందుకని మాట్లాడుతున్నారని మహిళలు రాజకీయాల్లోకి రాకూడదని కుట్రబుద్ధితో మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా అమలు చేయడం లేదని ఈ సందర్భంగా వై విక్రం విమర్శించారు. చిలకల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ మే 19వ తేదీన అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు పెరుమాళ్ళ మోహన్రావు పార్టీ మండల కమిటీ సభ్యులు కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, పోతురాజు వెంకటి, జట్ల ఆనందరావు, సత్తెనపల్లి శ్రీను, తిప్పర్తి నరసింహారావు, తాళ్లపూడి మంగమ్మ, కుర్రి వెంకటస్వామి, తోట నాగరాజు, పందుల నాగమణి, వేదగిరి మురహరి తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన రావులపల్లి

భద్రాచలం మే 16 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :– భద్రాచలం పట్టణంలోని కాలేజి గ్రౌండ్లో భద్రాచలం పట్టణంలో లోకల్ ప్లేయర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టు బిట్స్ క్రికెట్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృఢత్వాన్ని పెంచుతాయని, యువకులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, కొలిపాక శివ సాయి, క్రికెట్ ప్లేయర్స్ పాల్గొన్నారు.

## ఈ నెల 18న ఉచిత కంటి వైద్య శిబిరం

సూర్యాపేట (జనంసాక్షి) :

జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 18న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదగాని నాగేశ్వరరావు, శనగల యాదగిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శరత్ మాక్స్ లేజర్ కంటి ఆసుపత్రి వరంగల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు,అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నూతనకల్ మే16 (జనంసాక్షి)

మే 16న జాతీయ డెంగ్యూ నివారణ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతనకల్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం గురించి పిహెచ్ఎన్ దయమణి మాట్లాడుతూ సమాజంతో మమేకమై డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశ కార్యకర్తలకు ఆరోగ్య సిబ్బందికి సూచించారు వారు మాట్లడుతూ డెంగ్యూ వైరస్ వ్యాధిని హాని కలిగించే ఎడిస్ ఈజిప్టి అనే టైగర్ దోమ మన ఇంటి పరిసరాలలో చిన్న చిన్న పాత్రలలో స్థావరం ఏర్పాటు చేసుకొని పగటి పూట కుట్టడం జరుగుతుందని తెలిపారు వారానికి ఒక సారి ఇంటి పరిసరాల్లో లార్వా తొక దశ పురుగులు లేకుండా చేసుకోవాలని దోమ తెరలు వాడాలని, కిటికీలకు జాలిలు బిగించాలని కూలర్ లో ఉన్న నీరును వారానికి ఒక సారి మార్చాలి అని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో జి చిన్ని హెచ్ఎస్ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండి భగీరథ్ నీ వెంటనే అరెస్ట్ చేయాలి

**బిఆర్ఎస్ నాంపల్లి మండల ప్రచార కార్యదర్శి కోన్ రెడ్డి ఏడుకొండలు**

**ఉన్నోళ్లకి చట్టాలుగా మారిన చట్టాలు - పేదోడికి ఒక న్యాయం పెద్దోలకి ఒక న్యాయమా..?**

నాంపల్లి,మే 16 (జనంసాక్షి)



భారత హోమ్ శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమారుడు ఒక మైనర్ బాలికను లైంగిక దాడి,వేదింపులు,మోసం చేసిన కేసులో పోక్సో కింద కేసు నమోదు చేసిన విషయం అందరికీ తెలిసిన విషయమే కానీ తెలంగాణ పోలీసులు ఇప్పటి వరకు నిందితుడిని అరెస్ట్ చేయకపోవడం విచారకరమైన విషయం.తెలంగాణ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా లేక డబ్బు,అధికారం ఉన్న వారి కోసం గుర్కగా పనిచేస్తుందో అర్థం అవ్వడం లేదు కేసు నమోదు చేసి చోద్యం చూస్తునారు అని నాంపల్లి మండల బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి కోన్ రెడ్డి ఏడుకొండలు ప్రభుత్వాని ,పోలీస్ వ్యవస్థను తప్పు పడుతూ, పరారీలో ఉన్న బండి భగీరథ్ నీ వెంటనే అరెస్ట్ చేసి మైనర్ బాలికకు న్యాయం చేయాలి అని అన్నారు. ఈ సంఘటన చూసిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో డబ్బు ,అధికారం ఉంటే చాలు ఏదైనా చేయొచ్చు చట్టాలను చుట్టలుగా మార్చుకోవచ్చు అని,పేద వారికి ఈ ప్రభుత్వంలో స్వేచ్ఛగా జీవించే అధికారం లేదు,న్యాయం దొరకదరడం లేదు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు ఇకనైనా తెలంగాణ సమాజం మేల్కొని బాధితురాలికి న్యాయం దొరికేవరకు పోరాడాలి , అన్నింటికి స్పందించే కొంత మంది బిజెపి నాయకులు ఈ విషయంలో నోరు మెదపడం లేదు,ఇకనైనా ఆడ బిడ్డ కోసం ప్రశ్నించాలి అని అన్నారు.



## గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

**పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశంలో ఎంపీడీవో సునీత**

నూతనకల్ మే16(జనంసాక్షి )

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం నిర్వహించారు శనివారం వారు మాట్లాడుతూ వేసవిలో ఎండలు పెరుగుతున్న కారణంగా గ్రామాలలో నీటి ఎద్దడి సమస్యలు లేకుండా త్రాగునీటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని పంచాయతీ సెక్రెటరీలను ఆదేశించారు పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరము కొనసాగించాలని గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హమీ పనులను పరిశీలించాలి అధిక ఉష్ణోగ్రతల వలన వరి కొనుగోలు కేంద్రాలు ఉపాధి పనులు జరిగే ప్రాంతాలలో ప్రజలకు వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు త్రాగునీరు నీడ సౌకర్యాలు కల్పించాలి అట్టి ప్రాంతాలను పరిశీలించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## 963 సర్వే నెంబరు భూమి ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

**అక్రమ కట్టడాలకు ఇంటి నెంబర్లు కేటాయించొద్దు**

**కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్**

భువనగిరి, మే16 (జనంసాక్షి)

భువనగిరి పట్టణంలోని 28వ వార్డులో పాత భారత్ టాకీస్ ఎదురుగా ఉన్న 963 సర్వే నెంబరు భూమిలో జరుగుతున్న అక్రమ ఆక్రమణలు, చట్ట విరుద్ధ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని 28వ వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్ మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్‌లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని అక్రమంగా ప్లాట్లుగా విభజించి విక్రయాలు జరిపారని, రాత్రికి రాత్రే అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. చట్ట విరుద్ధంగా నిర్మించిన ఇళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇంటి నెంబర్లు కేటాయించవద్దని అధికారులను కోరారు. అక్రమ భూ ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ ఫిర్యాదు కార్యక్రమంలో యువ టీం కన్వీనర్ సూదగాని రాజు, కాంగ్రెస్ నాయకుడు పోత్నక్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకు అక్షరమాల కార్యక్రమంపై రిసోర్స్ పర్సన్లకు అవగాహన

హాలియా, మే 16 జనంసాక్షి

హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మకు అక్షరమాల కార్యక్రమంపై రిసోర్స్ పర్సన్లు, సంఘ సమాఖ్య అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ చదువు రాని వారికి అక్షర జ్ఞానం అందించి చదవడం, రాయడం, అంకెలను గుర్తించడం వంటి ప్రాథమిక విద్యను నేర్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నిరక్షరాస్యత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని చెప్పారు. మహిళా సాధికారతలో భాగంగా 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలకు అక్షర జ్ఞానం అందించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకురాలు పద్మ తన స్వంత ఖర్చులతో రిసోర్స్ పర్సన్లను ప్రోత్సహిస్తూ, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసి చురుకుగా పనిచేసిన వారికి బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి బి. శ్రీవాణి, ఎన్. సుశీల, ద్వితీయ బహుమతిఎన్. పద్మ, ఏ. నాగరాణి, తృతీయ బహుమతి జి. ప్రమీల, ఆర్. రేణుకలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మ, శివకుమార్, రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లి లో సోమవారం 2కే రన్

ములకలపల్లి మే 17 జనంసాక్షి :

ప్రజా పాలన ప్రగతి నివేదిక –99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ నెల 18 నుండి 23 వరకు యువజన వారోత్సవాలు మండల స్థాయి లో నిర్వహిస్తున్నట్లు ఎంపిడీఓ రామారావు ఒక ప్రకటన లో తెలియజేసారు. దానిలో భాగంగా సోమవారం 18 వ తేదీ ఉదయం 9.30 గంటలకు ములకలపల్లి లోని జిఖఉటా పాఠశాల నుండి 2 కె రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాల నుండి బస్ స్టాండ్ వరకు, మరల బస్ స్టాండ్ నుండి జిల్లా పరిషత్ పాఠశాల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఆ తర్వాత యోగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బండి భగీరద్‌ను తక్షణం అరెస్టు చెయ్యాలి

**○బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి**

**○సిపిఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్**

అడ్డగూడూర్/మే 16(జనంసాక్షి)



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరద్ పై నమోదైన పొక్సో కేసులో అతన్ని వెంటనే అరెస్టు చేసి, బాధితురాలికి న్యాయం చెయ్యాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున అడ్డగుడూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిందుతునిపై పోక్సో చట్టం క్రింద కేసు నమోదయినా, ఇప్పటి వరకు అరెస్టు చేయకపోవడం సరికాదని, వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించి, బాధితురాలికి న్యాయం చెయ్యాలని ప్రభుత్వాని కోరారు. బాధితురాలు కుటుంబసభ్యులు పిర్యాదు చేయదానికి వెళ్తే, పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దారుణంగా ఉందని, బాధితులను స్టేషన్లో నే ఉంచి ఆ సమాచారాన్ని నిందుతులకు చేరవేశారని, నిందితులు కరీంనగర్ లోనే బాధితురాలిపై హని ట్రాప్ కేసుపెట్టె వరకు పోలీసులు వేచిచూసి, ఆ తరువాతే పిర్యాదు స్వికరించడం చూస్తుంటే చట్టం పలుకుబడి గల వారికి చుట్టంగా మారిందనే అర్థం అవుతుందని అన్నారు. భేటీ బచావ్ అంటూ గొప్పలు చెప్పుకునే బీజేపీ నేతలు దీనికి ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. బీజేపీ నాయకుల నుంచే మహిళలకు, బాలికలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో దేశాన్ని కుదిపేసిన ఉత్తరప్రదేశ్ హత్రాస్ ఘటన, మల్లయోధులపై బీజేపీ ఎంపీ బ్రజ్ భూషణ్ సింగ్ కేసుల్లో బీజేపీ ప్రభుత్వం ఎలాగైతే నిందుతులను కాపాడే ప్రయత్నం చేసిందో, ఇప్పుడు కూడ అదే దోరని కనిపిస్తుందని పేర్కొన్నారు. బాధితురాలికి అండగా నిల్వవలసిన ప్రభుత్వం, పోలీసులు నిందితులకు కొమ్ము కాయడం సరికాదని, ఇప్పటికైనా రాజకీయ వత్తిళ్లకు తలోగ్గకుండా నిందుతుణ్ణి వెంటనే అరెస్టు చేసి, బాధితురాలుకు రక్షణ కల్పించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వళ్ళంబట్ల శ్రీనివాసరావు, శీలం శ్రీనివాస్,మాధను థామస్, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# పార్టీ బలోపేతం కు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

● వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ - సాబీర్ పాషా

● ఎంపీటీసీ ,జెడ్పీటీసీ ఎన్నికలకు సన్నద్ధం కండి



**మణుగూరు, మే 16 (జనంసాక్షి):** పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి ,జడ్పిటిసి అత్యధిక స్థానాల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. శనివారం మణుగూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో జక్కుల రాజబాబు అధ్యక్షతన మండల పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా హాజరై మాట్లాడుతూ.... ప్రజా సమస్యల కోసం నిత్యం అలుపెరగని పోరాటాలు కొనసాగిస్తూ ప్రజా సమస్యల ఎజెండాగా పనిచేస్తూ కార్మిక ,కర్షక ,రైతాంగ ,విద్యార్థి మహిళ ,యువజన సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తూ పార్టీ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో సిపిఐ పాత్ర ఎనలేనిదని ఒకప్పుడు ఎమ్మెల్యే, ఎంపీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సొసైటీ చైర్మన్లు, గెలుచుకున్న చరిత్ర సిపిఐ పార్టీదే నని, భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీ బలోపేతంకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని దీని కోసం గ్రామస్థాయి నుంచే నాంది పలకాలని రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కాల రాయాలని చూస్తుందని, నేడు రాష్ట్రంలో వడ్లు కొనే పరిస్థితి లేకుండా తయారైందని, ఆరుకాలం పండించిన పంట చిన్న, సన్నకారు రైతులు ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయక పోవడంతో అతి తక్కువ ధరకు దళారులకు అమ్ముతూ నష్టపోతున్నారని, ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల దగ్గర నుండి నేరుగా వడ్లను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని, ప్రజా స్వామ్య బద్ధంగా ప్రాథమిక సహకార ఎన్నికలు నిర్వహించాలని, లేకుంటే రైతుల ఆగ్రహానికి ప్రభుత్వం చవి చూడాల్సి వస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు ,రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి ,నరాటి ప్రసాద్, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి సిపిఐ జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, జిల్లా సమితి సభ్యులు వై రామ్ గోపాల్, ఎడారి రమేష్ సోందే కుటుంబ రావు, సిపిఐ సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్, మంగి వీరయ్య, కామిశెట్టి రామారావు, గడ్డం వెంకటేశ్వర్లు, తోట రమేష్ ,చింతల దశరథ, కొత్తపల్లి సీతారాములు, వేర్పుల నరేష్, ఎస్ వి నాయుడు, పులిగల రమేష్, బాడిస సతీష్, నోముల రవి, వజ్జ వెంకటేశ్వర్లు, ఎలుక రాఘవులు, కనితి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## తాండ్ర వెంకటేశ్వరరావు కి పలువురి పరామర్శ

**ములకలపల్లి మే 17 జనంసాక్షి :** తాండ్ర నారాయణ రావు ట్రస్ట్ వ్యవస్థాపకులు తాండ్ర వెంకటేశ్వరరావు మాతృమూర్తి తాండ్ర లలితాదేవి ఇటీవల మరణించిన విషయం విధితమే. తాండ్ర వెంకటేశ్వరరావును పరామర్శించడానికి పలువురు ఆయన స్వగృహం పొగళ్లపల్లి కి చేరుకొని సంతాపం వ్యక్తం చేస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం నాడు కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, విజయవర్ధిని సంస్థల అధినేత చింతలపూడి సాయి కుమార్, సుజాతనగర్ ఉమ్మడి మాజీ సర్పంచ్ గండమాల భాస్కర్,ఔఖీ ట్రస్ట్ సభ్యులు తాండ్ర నాగబాబు, యాదవ్ సంగం రాష్ట్ర నాయకులు మచ్చా శ్రీనివాస్ యాదవ్ ,ఔజఎ మండల అధ్యక్షుడు గుంట్రూ సాయి తదితరులు పాల్గొని తాండ్ర లలితదేవి కి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నడిపల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హత్యకేసులో నిందితుడు అరెస్టు

**బూర్గంపహాడ్ మే 16 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- హత్యకేసులో నిందితుడిని అరెస్టు చేసి శనివారం కోర్టుకు హాజరుపర్చినట్లు పాల్వంచ సీఐ సతీష్ తెలిపారు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. ఈనెల 11న ఉదయం 3.30 గంటల సమయంలో మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఐటీసీ లారీ యార్డు పక్కన బీహార్ కు చెందిన కుందన్ సింగ్, చత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన డానియల్ నాగ్, విజయవాడకు చెందిన లక్ష్మణ గత కొంతకాలంగా రాయల్ ఆటో పార్ట్స్ లారీ మెకానిక్లుగా పనిచేస్తూ అక్కడే జీవనం సాగిస్తున్నారు. వారు అద్దెకు ఉంటున్న గది పక్కనే కరీంనగర్ కు చెందిన శ్రావణ్ అనే వ్యక్తి లారీ మెకానిక్ పనిచేస్తూ అక్కడే ఉంటున్నాడు. 10వ తేదీ రాత్రి మృతుడు కుందన్సింగ్కు, నిందితుడు శ్రావణ్ కు మద్య మద్యం మత్తులో గొడవ జరగ్గా ఆ గొడవని మనసులో పెట్టుకుని కుందన్సింగ్ ని ఎలాగైనా చంపాలని శ్రావణ్ 11న 3.30 గంటల సమయంలో అక్కడ ఉన్న బండరాయితో తలపై కొట్టి హత్యచేశాడు. ఈ హత్య కేసుకు సంబంధించిన నిందితుడు శ్రావణ్ ను అదుపులోకి తీసుకుని విచారించి శనివారం కోర్టుకు రిమాండ్ చేసినట్లు సీఐ తెలిపారు.

# మిషన్ భగీరథ నీటి నాణ్యతపై అవగాహన సదస్సు

**బూర్గంపహాడ్ మే 16 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బుర్గంపహాడ్ మండల కేంద్రమైన బూర్గంపహాడ్ లో మిషన్ భగీరథ (ఇంట్రా) డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరబ్రహ్మదేవ్, మండల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ ఆదేశాల మేరకు సర్పంచ్ మందా నాగరాజు అధ్యక్షతన శనివారం నీటి నాణ్యత పరీక్షల ప్రయోగశాల సిబ్బంది అహద్పాషా, వెంకట్ మహరాజ్లు మిషన్ భగీరథ నీటి నాణ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలకు భూగర్భజలాలు, మినరల్ వాటర్, మిషన్ భగీరథ నీటికి సంబంధించి వ్యత్యాసాలు, తేడాలు వివరించి వారిలో ఉన్న అపోహలను తొలగించి ప్రభుత్వం సరఫరా చేసే మిషన్ భగీరథ నీటిని తాగి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బర్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ డిమాండ్ ను బట్టి రైతులు వరిరకాలు ఎంపిక చేసుకోవాలి

### విత్తనోత్పత్తిపై అన్నదాతలకు అవగాహన శిబిరం



**బూర్గంపహాడ్ మే 16 (జనంసాక్షి)**

అన్నదాతలు మార్కెట్ డిమాండ్ను బట్టి వరి రకాలను ఎంపిక చేసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ టి. భరత్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావుతో కలిసి రైతులకు విత్తనోత్పత్తిపై అవగాహన సదస్సు నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా విడుదల చేసిన నాణ్యమైన రకాలను దృష్టిలో ఉంచుకుని ప్రయోగాలు, కేంద్రం అందిస్తున్న సాంకేతిక సహకారం ద్వారా వరి, కంది విభాగాల్లో సమగ్ర విత్తనోత్పత్తి చేపడుతున్న వివరాలను వివరించారు. రైతులకు ఎరువుల అదనపు వాడకం భూసారం తగ్గడానికి కారణమవుతుందన్నారు. పోటీతత్వ భావంతో మోతాదుకు మించి రసాయన ఎరువుల వినియోగం నేల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని సూచించారు. పచ్చి రొట్ట పైర్లు (జీలుగు, జనుము, పిల్లిపెసర, పెసర, మినము) సాగుతో పంట పరివర్తన చేస్తూ నేలను సుస్థిరంగా ఉంచేందుకు పచ్చిరొట్ట పైర్లను వాడుకోవాలని సూచించారు. ఉద్యానశాస్త్రవేత్త బి.శివ మాట్లాడుతూ రైతులు ఒకే రకమైన పంటలపై ఎక్కువగా ఆధారపడటం వల్ల ఆ పంటలకు వచ్చిన ఇబ్బందులు పూర్తి ఆదాయాన్ని తగ్గిస్తాయని, పంట మార్పిడి వల్ల ఒక నిర్దిష్ట సందర్భంలో పంట వైఫల్యం వచ్చినా ఇతర పంటల వల్ల ఆదాయం సమతుల్యం చేసుకోవచ్చని ఆ సమయంలో మట్టి ఆరోగ్యాన్ని రక్షించవచ్చన్నారు. ఈ అవగాహన సదస్సులో సొసైటీ సీఈవో ప్రసాద్, పాలకవర్గ సభ్యులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# భీమా జువెల్స్‌లో ఘనంగా కార్డియో అవగాహన కార్యక్రమం

### గుండె ఆరోగ్యంపై భీమా జువెల్స్ సిబ్బందికి అవగాహన కల్పించిన వైద్య నిపుణులు

### సిబ్బందికి గుండె ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన వైద్య నిపుణులు

**ఖమ్మం, మే 16 (జనంసాక్షి)**

ఖమ్మం భీమా జువెల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్డియో అవగాహన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై సిబ్బందికి సూచనలు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ చక్ర హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ లవకుమార్ హాజరై గుండె ఆరోగ్య పరిరక్షణపై కీలక సూచనలు చేశారు. ఆయనతో పాటు హాస్పిటల్ వైద్య బృందం భీమా జువెల్స్ సిబ్బందికి ప్రత్యేక గుండె ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రక్తపోటు, షుగర్, గుండె స్పందన వంటి ప్రాథమిక పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లవకుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, అధిక ఒత్తిడి, అసమయ భోజనం, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం వంటి కారణాలతో గుండె సంబంధిత వ్యాధులు యువతలో కూడా పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమా జువెల్స్ బ్రాంచ్ మేనేజర్ మోహన కృష్ణ, డిపార్ట్‌మెంట్ మేనేజర్ లింగస్వామి, హెచ్ఆర్ మహేశ్వరి, శివ, వంశీ, కావేరి, మానస, అను, సింధు, అనురాధ, శివ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన వైద్య బృందానికి మరియు పాల్గొన్న అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.





# మరో సమరానికి సై..

## తొలితరం తెలంగాణ ఉద్యమ కారులు ఎం.డి. జహీర్ అలీ



**ఖమ్మం మే 16( జనంసాక్షి )**
తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించే కమిటీ లో కనీసం ఒక్కరంటే ఒక్క రు కూడా తొలితరం ఉద్యమకారులకు అవకాశం లేకపోవటం, తెలంగాణ ఉద్యమకారులకు అవమానం, మెదటితరం ఉద్యమకారుల భాగస్వా మ్యం లేకుండానే కేవలం ఒక్క తుదితరం తోనే తెలంగాణ సాధించారా..?అని తెలంగాణ తొలి ఉద్యమకారులు, ప్రముఖ న్యాయవాది మహమ్మద్ జహీర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. మనకు తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ నాయకత్వం, సోనియా గాంధీ అనే విషయమే మర్చిపోయారా? ఇపుడు బిఆర్ఎస్ కు మేలు చేసే కార్యచరణ ఎలా తీసుకుంటారు.? , కేశవరావు ఇంట్లో ఒక పోస్టు ఇచ్చారు చాలదా? మళ్లీ ఈయనకు అవసరమా? తెలంగాణ ఉద్యమం లో ఎంతో మంది ముస్లిం మైనారిటీ ల త్యాగాలు న్నాయి. కానీ ఈ కమిటీ లో ఒక మైనారిటీ కూడా లేరు, మైనారిటీలు పలువురు తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో ఉండి పని చేసిన విషయం మీకు తెలియదా? ఈ కమిటీ కి ఇపుడు చైర్మన్ గా ఎంపికైన పచ్చి అవకాశ వాది కె. కేశవరావు స్వయంగా గత 10 ఏండ్లు బిఆర్ఎస్ పార్టీలో ఉండి అప్పుడు ఏమి చేయకుండా, ఇపుడు మళ్ళీ అధికార కాంగ్రెస్ పార్టీ పంచన చేరి తనకోసం ఫ్యామిలీ ప్యాకేజీలు మాట్లాడు కోవడంలో బిజీ అయ్యారు తప్పితే, ఆయన తెలంగాణ ఉద్యమకారుల కు ఏమి చేశారు? ఇప్పుడు ఏమి చేస్తారు ? రేవంత్‌రెడ్డి సర్కారుకు నిజంగా తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చెయ్యాలి అనుకుంటే, వాళ్ళ బాధలు కష్టాలు తెలిసి స్పందించే వారితోనే కమిటీ వెయ్యాలని, అందరిని సంప్రదించాకే కమిటీ కార్యాచరణ మెదలెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారిని కోరుతున్నాను. కమిటీ ఏర్పాటు లోనే డొల్ల తనం ఏర్పడితే న్యాయం జరుగుతుందనే భావన కూడా రాదని జహీర్ అలి విమర్శించారు .

**హక్కుల కోసం తొలి ఉద్యమం**
1969లో తెలంగాణ ప్రజల హక్కుల కోసం తొలి ఉద్యమం ప్రారంభించిన ఖమ్మం ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించకపోవడం, ప్రాధాన్యత ఇవ్వకపోవటానికి, మూర్ఖులుగా భావిస్తోందా? అనే భావన వ్యక్తం అవుతుందని జహీర్ అలి అన్నారు. అప్పుడు డాక్టర్ కేశవరావు గానీ, నామినేట్ అయిన మిగతా ఐదుగురు సభ్యులు గానీ పుట్టలేదు, 'ఆంధ్ర దోపిడి రాజ్యం దొంగల రాజ్యం'కు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజల కోసం పోరాడటానికి కళ్ళు కూడా తెరవలేదు. ఇప్పుడు తెలంగాణ ప్రజలు, చైర్మన్‌గా, ప్రభుత్వ సలహాదారుల బృందంలో సభ్యులుగా అవ్వడానికి అర్హత కొలమానం ఏమిటని అడుగుతున్నారు. రేవంత్ తీసుకున్న నిర్ణయం చట్టరీత్యా సరైనది కాదు. ఇది తెలంగాణ ప్రజల హక్కుల కోసం నిజంగా పోరాడిన యోధులకు, అవమానకర నిర్ణయమని, ముఖ్యంగా గత 55 ఏళ్ల ఉద్యమంలో మరణించిన ఎన్నో కుటుంబాలు న్యాయం కోసం వేచి ఉన్నారు. ఆతతో బ్రతికి ఉన్న మరో సుమారు 350 మంది యువ కార్యకర్తలకు అన్యాయం చేస్తోంది. తెలంగాణ పాలక ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను మేము ఇకపై సహించబోము. తెలంగాణలోని అధికార వర్గాలకు ఇది చివరి హెచ్చరికగా భావించాలని జహీర్ అలీ తెలిపారు.



## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

**పి.ఓ.డబ్ల్యూ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన**

ఖమ్మం రూరల్, మే 16:(జనం సాక్షి )
మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడు బండి సాయి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పి.ఓ.డబ్ల్యూ, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఎం.వి.పాలెం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య మాట్లాడుతూ, నిందితుడిని కాపాడేందుకు రాజకీయ ప్రభావం ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. మైనర్ బాలికనే దోషిగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పి.ఓ.డబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ, జిల్లా నాయకులు పూలమ్మ, బందెల లలిత, సత్యవతి, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు మల్లీదు నాగేశ్వరరావు, కుర్ర వెంకన్న, అవిరినేని వెంకన్న, రాము, రెంటాల యాదగిరి, తోకల వెంకన్న, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న డ్రైవర్లు





**కొండమల్లేపల్లి, మే 16 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన రమావత్ రవి అనే డ్రైవర్ గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. రెండు రోజుల క్రితం అతడికి నల్లగొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ చేసి స్టంట్ లు వేశారు. విషయం తెలుసుకున్న కొండమల్లేపల్లి, దేవరకొండ ప్రైవేట్ యూనియన్ ఓనర్లు, డ్రైవర్లు 70 వేల రూపాయల పోగు చేసి రవి కుటుంబ సభ్యులకు అందజేశారు. తోటి మిత్రుడు ఆపదలో ఉంటే తోడుగా మేమున్నామంటూ ఆర్థికంగా మానసికంగా భరోసానివ్వడం గర్వించదగ్గ విషయమని పలువురు యూనియన్ సభ్యులను మెచ్చుకున్నారు. తమ తోటి మిత్రుడికి మేమున్నామనే ధైర్యం ఆ కుటుంబానికి ఇవ్వడం మా బాధ్యత అని యూనియన్ సభ్యులు పేర్కొన్నారు. ఇలా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని మానవత్వంతో ఆదుకుంటే వీరిని ఆదర్శంగా తీసుకొని మరికొన్ని యూనియన్లు సంఘాలు ముందుకు వస్తాయని పలువురు స్వచ్ఛంద సంస్థల వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



## ధరల మోతతో పేదల జీవితాలు దుర్భరం

- సామాన్య ప్రజల ప్రయోజనాలు కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం
- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు
- సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
దేశంలో కేంద్ర ప్రభుత్వం ధరల మోతతో పేదల జీవితాలు దుర్భరంగా మారాయని, సామాన్య పేద ప్రజల ప్రయోజనాలను కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావులరాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు విమర్శించారు. శనివారం హుజూర్ నగర్ లో సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పట్టణ సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి సామాన్యుల జీవితాల్లో కష్టాలు మొదలయ్యాయి అన్నారు. కార్పొరేట్ సంస్థలకు వేలకోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ, అప్పులను రద్దు చేస్తూ పేదలకు సంబంధించి నిత్యవసరాలు అయినా గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం వలన జీవించలేని పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని తెలిపారు. గ్యాస్ ఇంధన ధరల పెంపుతో అన్ని రకాల వస్తు సేవలు ధరలు విపరీతంగా పెరిగాయి అన్నారు. సామాన్యులకు పేదలకు మేలు జరిగేలా ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ, సోమగాని కృష్ణ, యల్లావుల రమేష్, చేన్నగాని సైదులు, ఇందిరాల వెంకటేశ్వర్లు, జడ వెంకన్న, యల్లావుల శివ, అమరవరపు పున్నయ్య, బత్తిని మల్లయ్య, వీరయ్య, కొట్టు మోహన్ రావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమకారుల గుర్తింపు కోసం కమిటీ ఏర్పాటు చేయడం అభినందనీయం

**మండల అధ్యక్షుడు నోముల శంకర్**



**రామన్నపేట మే 16 (జనంసాక్షి):**
తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం కమిటీ ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు నోముల శంకర్ అన్నారు. శనివారం రామన్నపేట మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో హామీల అమలులో భాగంగా ఈ కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కమిటీ చైర్మన్ గా కే. కేశవరావు ను, పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ కొదండరాం, అద్దంకి దయాకర్, ఎస్ రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి సభ్యులుగా నియమించడం ద్వారా ఉద్యమకారుల గుర్తింపుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కమిటీ ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యమకారులకు సరియైన న్యాయం జరుగుతుందని మండల ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఉద్యమకారుల పోరం అధ్యక్షులు చీమ శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్. కె చాంద్ లకు రామన్నపేట ఉద్యమకారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య రాష్ట్ర నాయకులు రెబ్బాసు రాములు ఉద్యమ నాయకులు గంగాపురం యాదయ్య, గొలుసుల ప్రసాద్, యాదాసు లక్ష్మణ్, కై రంకొండ సంతోష్, పెండం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణనకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి



**సూర్యాపేట (జనంసాక్షి):**
జనగణనకు వచ్చేటువంటి ఎన్యుమరేటర్లకు ప్రతి ఒక్కరు సహకరించి తమ వివరాలు తెలపాలని సెన్సెస్ చార్జ్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హనుమంత రెడ్డి అన్నారు. శనివారం పట్టణములో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో జనగణనకు సుమారు 267 మంది ఎన్యుమరేటర్లకు, 43 మంది సూపర్వైజర్లు పని చేస్తున్నారని తెలిపారు. వీరందరూ 48 వార్డుల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. జనగణనలో తొలుత భవనాలు, కుటుంబాల వివరాలు సేకరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, సూపర్వైజర్లు సుధీర్ రెడ్డి, శ్రీనివాస్, ఎన్యుమరేటర్లు దేవిరెడ్డి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో ప్రజలపై అదనపు భారం

## వడ్ల కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**భువనగిరి, మే16 (జనంసాక్షి)**
పెట్రోల్, డీజిల్ ధరలను వరుసగా పెంచుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతోందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విమర్శించారు. పెరిగిన ఇంధన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శనివారం భువనగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో గాదేగాని మాణిక్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో రవాణా ఛార్జీలు మరింత పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధానాలు అమలు చేస్తూ ప్రజలపై పన్నుల భారం పెంచుతోందని ఆరోపించారు. చట్టం అందరికీ సమానంగా అమలుకావాలని, అధికారంలో ఉన్నవారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో వడ్ల కొనుగోలు ప్రక్రియలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన సదుపాయాలు లేకపోవడం, ధాన్యం తూకాల్లో ఆలస్యం, తేమ శాతం పేరుతో ఇబ్బందులు పెట్టడం, చెల్లింపులు సకాలంలో చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు.అకాల వర్షాలతో ధాన్యం తడుస్తున్నప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గోదాములు, త్రాగునీరు, విశ్రాంతి సదుపాయాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి మద్దతు ధర పూర్తిగా అమలు చేయాలని, మధ్యవర్తుల జోక్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు.రైతులకు చెల్లింపులు వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత పాటించాలని కోరారు. రైతులను ఇబ్బంది పెట్టే అధికారులపై చర్యలు తీసుకోవాలని, సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. నిరుద్యోగం, కార్మికులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు, కురిమిద్ద శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఎండి ఇమ్రాన్, బండి జంగమ్మ, కొల్లూరి రాజయ్య, బచ్చన్నగోని గాలయ్య, చెక్క వెంకటేష్, ఉప్పల ముత్యాలు, పల్లె శేఖర్ రెడ్డి, చిగుర్ల లింగం, పేరబోయిన మహేందర్, యేశాల అశోక్ జిల్లా సమితి సభ్యులు కల్లేపల్లి మహేందర్, సోమన సబిత, అన్నపు వెంకట్, మరుపాక వెంకటేష్, అన్యమైన వెంకటేష్, ఇంజా హేమలత, చాపల అంజయ్య, కలకొండ సంజీవ, దాసరి లక్ష్మయ్య, బబ్బూరి శ్రీధర్, మూల పోచయ్య, వడ్లకొండ భారతమ్మ, కాశపాక దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు  తగ్గించాలి

## వాహనాలను తాళ్ళ తో లాగి వినూత్న ప్రదర్శన

**తుంగతుర్తి మే 16 (జనంసాక్షి)**
కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ తగ్గించాలని కోరుతూ శనివారం తుంగతుర్తి మెయిన్ రోడ్డుపై టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పలు వాహనాలను తాళ్ళ తో లాగి వినూత్న ప్రదర్శన నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ లను లీటర్కు మూడు రూపాయలు పైగా పెంచి సామాన్యులపై పెను భారం మోపిందని అన్నారు. పెట్రోల్ డీజిల్ పై లీటరు కు మూడు రూపాయలు  పెంచడం వలన నిత్యావసర వస్తువులపై అధిక ధరలు పెరిగి సామాన్య మానవుని పరిస్థితి దిగజారిపోయే ప్రమాదం ఉందని అన్నారు, ఇప్పటికే దేశంలో నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో పేద ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన పెట్రోల్ డీజిల్ తగ్గించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు మల్యాల రాములు. సోమేష్. గోపగాని శ్రీనివాస్. గుండగానీ లక్ష్మయ్య. మల్లేష్. సింహాద్రి. సర్పంచ్ రమేష్. మహేష్. యాకు నాయక్, కదారి దాసు. ఉప్పల వీరయ్య. రవి., వీరోజీ నాయక్. యాకూబ్. తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో గ్యాస్ మాఫియా

## వెంకీపల్లి గ్రామస్తుల ధర్నా



- మహిళల ఫోన్లతో ఓటీపీ లు కొట్టేసి బ్లాక్‌లో సిలిండర్ల దందా
- భారత్ గ్యాస్ ఆటో సప్లయర్ సైదులు బరితెగింపు..
- గ్యాస్ అడిగితే మహిళలపై బూతుపురాణం..

**మర్రిగూడ, మే16 (జనంసాక్షి)**
మర్రిగూడ మండలంలో గ్యాస్ సిలిండర్ల పంపిణీ పేరుతో అడ్డగోలు దోపిడీ వెలుగులోకి వచ్చింది. మర్రిగూడ భారత్ గ్యాస్ ఆటో సప్లయర్ సైదులుఆగడాలకు హద్దే లేకుండా పోయింది. మహిళల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, వారి ఫోన్లతోనే గ్యాస్ బుక్ చేసి ఓటీపీ లు కొట్టేస్తూ బ్లాక్ మార్కెట్‌లో సొమ్ము చేసుకుంటున్నాడనే తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం వెంకీపల్లి గ్రామస్తులు, బాధిత మహిళలు పెద్ద ఎత్తున ఖాళీ సిలిండర్లతో మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. సప్లయర్ సైదులుపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, మర్రిగూడ ఎమ్మార్వో జక్కర్తి శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. మహిళలకు తెలియకుండానే వారి ఫోన్లతో గ్యాస్ బుకింగ్ చేసి, వచ్చిన ఓటీపీ లు బలవంతంగా తీసుకుంటున్నాడు.సక్రమంగా బుక్ చేసుకున్న వినియోగదారు లకు గ్యాస్ ఇవ్వకుండా రోజుల తరబడి తిప్పించుకుని, ఆ సిలిండర్లను శివన్నగూడెంలోని ఒక కిరాణా కొట్టుకు అధిక ధరలకు తరలిస్తున్నాడు. సిలిండర్ కోసం ఫోన్ చేసిన మహిళలను అసభ్య పదజాలంతో, బూతులు తిడుతూదారుణంగా అవమానిస్తున్నాడు. గ్యాస్ బుక్ చేస్తే 3 రోజులు కాదు, వారాల తరబడి ఇవ్వడు. పైగా ఫోన్ చేస్తే నోటికొచ్చినట్లు తిడతాడు. ఇదేం పద్ధతి?" అని బాధిత మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. మహిళలను వేధిస్తూ, బ్లాక్ దందా చేస్తున్న సప్లయర్ సైదులు పై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలని, శివన్నగూడెంలో బ్లాక్ సిలిండర్లు విక్రయిస్తున్న కిరాణా షాపుపై దాడులు చేసి సీజ్ చేయాలని కోరారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పిడి సన్యాసయ్య ఆదేశించారు.చివ్వెంల మండలం ఐలపురం, తర్మీయా తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రాల్లో నిర్వహిస్తున్న తూకాలు, రిజిస్టర్లు, తేమ శాతాన్ని పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం అకాల వర్షాల ముప్పు ఉన్నందున, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా లారీల రవాణాను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.కేంద్రాల వద్ద తార్పాలిన్లు, గన్ని బ్యాగుల కొరత లేకుండా చూసుకోవాలని, రైతులకు తాగునీరు, నీడ సదుపాయం కల్పించాలని పేర్కొన్నారు.కాటా అయిన వెంటనే ఆన్‌లైన్‌లో ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేసి, రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పిడి సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

## దోమలపై యుద్ధం ప్రకటించిన డీఎంహెచ్ఓ డా.పుట్ల శ్రీనివాస్

**మర్రిగూడ,మే 16 (జనంసాక్షి)**
జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో జిల్లా వైద్యాధికారి డా.పుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో పాల్గొన్న డీఎంహెచ్ఓ డా.పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, డెంగ్యూ ప్రాణాంతక వ్యాధి అని, దోమ కాటు ద్వారానే ఇది వ్యాపిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని సూచించారు. "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం పకడ్బందీగా నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డెంగ్యూ కేసులు నమోదు కాకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం చివర్లో వైద్య సిబ్బంది అందరితో కలిసి జాతీయ డెంగ్యూ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డా.కల్యాణ్ చక్రవర్తి, దేవరకొండ ఉప జిల్లా వైద్యాధికారి డా.రాహుల్, డా.దీప, డా.కృష్ణకుమారి, డా.నగేష్, పీహెచ్‌సీ వైద్యాధికారులు డా.శాలిని, డా.దీపక్, సూపర్వైజర్లు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఎమ్మెల్సీ నిధులు మంజూరు కొరకు వినతి

**మోటకొండూర్, మే 16 (జనం సాక్షి):**
ముత్తిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం నిధుల నుండి పది లక్షల రూపాయలు మంజూరు చేయాలని ముత్తిరెడ్డిగూడెం సర్పంచ్ బుడిగ బాలరాజు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, మండల కార్యదర్శిగాదేగాని మాణిక్యం, ముత్తిరెడ్డిగూడెం వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావుని కలిసిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి, కరస్పాండెంట్ మే 16 (జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావుని సచివాలయంలో శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి బస్వాపురం ప్రాజెక్టు కింద భూమి కోల్పోయిన భూనిర్వాసితులకి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి నిధులు విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.



# రైతుకు గిట్టుబాటు కలిగేలా మద్దతు ధరలు పెంచాలి

## కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ధరలు రైతుకు ప్రయోజనకరం కావు

### ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి




**జనం సాక్షి /ఆలేరు ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధరలు (ఎంఎస్పీ) రైతులకు ఏమాత్రం ప్రయోజనకరంగా లేవని, వాటిపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి డిమాండ్ చేశారు. శనివారం ఆలేరు పట్టణం లోని ఏఐకేఎంఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడివయ్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న భిక్షపతి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతు పెట్టుబడులు, శ్రమ, ఉత్పత్తి వ్యయాలకు అనుగుణంగా లేవన్నారు. ముఖ్యంగా వరికి కేవలం రూ 72 మాత్రమే పెంచడం సరైంది కాదని విమర్శించారు. రైతులు ఉపయోగించే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పనిముట్ల ధరలు భారీగా పెరుగుతున్నప్పటికీ, రైతులు పండించిన పంటలకు మాత్రం స్వల్పంగా మద్దతు ధరలు పెంచడం వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వరి మద్దతు ధరను రూ 2,441గా నిర్ణయిస్తూ కేవలం 3.93 శాతం మాత్రమే పెంచారని, పత్తికి 6.2 శాతం, మొక్కజొన్నకు 0.6 శాతం మాత్రమే పెంపు జరిగిందన్నారు. మరోవైపు ఎరువుల ధరలు 18.5 శాతం, వ్యవసాయ పనిముట్ల ధరలు సుమారు 25 శాతం వరకు పెరిగాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతు వ్యవ సాయం చేయడం భారంగా మారిందన్నారు. ప్రభుత్వం రైతులకు కేవలం 46 శాతం మాత్రమే రుణ సౌకర్యం కల్పిస్తోందని, మిగిలిన 54 శాతం వరకు రైతులు ప్రైవేట్ అప్పులపై ఆధారపడు తున్నారని చెప్పారు. గిట్టుబాటు ధరలు రాకపోవడం, పెట్టుబడులు తిరిగి రాకపోవడంతో రైతులు అప్పుల పాలై వ్యవసాయాన్ని వదులుకునే పరిస్థితి ఏర్పడుతోందని, కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలే కారణమని విమర్శించారు. పంటల కొనుగోలు విషయంలో కూడా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గోనె సంచుల్లో నింపి సిద్ధంగా ఉంచిన ధాన్యాన్ని లారీలు లేవనే కారణంతో కొనుగోలు కేంద్రాల నుంచి తరలించడం లేదన్నారు. దీంతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రైతులు అష్టకష్టాలు పడి పంటలు పండించినప్పటికీ, సకాలంలో కొనుగోళ్లు జరగక మరింత నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిర బోయిన రాజయ్య, జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, తమ్మడి అంజయ్య, మామిడాల బాల మల్లేష్, చిర బోయిన కొమురయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, అయిల యాకయ్య, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి

○ధరల పెంపుతో సామాన్యులపై మోయలేని భారం

○ధరలు తగ్గించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తాం

○సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**సూర్యాపేట (జనంసాక్షి):** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి పేదలపై భారం మోపిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో వాహనాన్ని తాళ్లతో లాగుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలతో ఇబ్బంది పడుతున్న సామాన్యులు తాజాగా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో పేద, మధ్య తరగతి ప్రజలపై మరింత భారం పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ధరలను పెంచబోమని ప్రచారం చేస్తూ ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలు పెంచారని విమర్శించారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతున్నామని మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ తగ్గినప్పుడు ఎందుకు ఇక్కడ ధరలు తగ్గించలేదో చెప్పాలని అన్నారు. కేంద్రం పేదల సంక్షేమాన్ని విస్మరిస్తుందని అన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు రేగటి లింగయ్య, పట్టణ కార్యవర్గ సభ్యులు చామల అశోక్ కుమార్, దీకొండ శ్రీనివాస్, పట్టణ మైనార్టీ నాయకులు ఎండి పాషా, ఏఐవైఎఫ్ గౌరవ పట్టణ అధ్యక్షులు కుక్కడపు శౌరి, పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్, పూస్నం రమేష్ , అయితగాని కామేష్, గురుస్వామి, మహిళా సంఘం నియోజకవర్గ నాయకురాలు పొదిల వెంకటమ్మ, దంతాల పద్మ రేఖ, దేశగాని హేమలత, సివిల్ సప్లై హమాలీ నాయకుడు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు

### టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి




**యాదాద్రి, కరస్పాండెంట్ మే 16 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించు కుంటూ కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుందని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్స వాలలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్య విజయోత్సవం 2025-26 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో ఎదిగేందుకు మొదటి మెట్టు అని విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి మంచి విద్య అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. జిల్లాలో ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అద్భుతమైన ఉత్తీర్ణత ఫలితాలు రికార్డు స్థాయిలో జిల్లా, మండల స్థాయిలో సాధించినందుకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలు అధికంగా జిల్లాలో 98.30% శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. ప్రభుత్వం విద్యపై పెద్దపీట వేసి విద్యారంగంలో మార్పు తేవడానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, నియోజకవర్గ స్థాయిలో పబ్లిక్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన తదితర వాటిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గతంలో పోలిస్తే ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు , రెసిడెన్షియల్ హాస్టల్స్ ఎక్కువ సంఖ్యలో పేద విద్యార్థులు చదువుకునేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రీ ప్రైమరీ, ఇంగ్లీష్ మీడియం వంటి సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో కల్పించభోతుందన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య కారణమైన విద్యార్థులకు ముందుగా అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు ఒక బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. నేను కూడా ఒక ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇప్పుడు ఒక ఉన్నత స్థాయిలో ఉన్నానని ఇది ఒక నిదర్శనంగా తీసుకొని ప్రతి ఒక విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన, మౌలిక సదుపాయాలు, సన్న బియ్యం , మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. జూన్ 2 నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థుల జ్ఞాపకశక్తి మెరుగు పరిచేందుకు ఉదయం అల్పాహారం కూడా మొదలు పెట్టనుంద న్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచితంగా పుస్తకాలు, షూ , స్కూల్ యూనిఫామ్ తదితరవి ప్రభుత్వం ఉచితంగా అందించి విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం అనేక సదుపా యాలు కల్పిస్తుందన్నారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్మీడియట్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న 10 వేల రూపాయల నగదు, అవార్డులు అందించి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. మండల స్థాయిలో మండలానికి ముగ్గురు చొప్పున మొత్తం 51 మంది టాపర్ విద్యార్థిని, విద్యార్థులను శాలువా, మెమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి, టీజీవో అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

### యువజన కాంగ్రెస్ నేత బర్రె నరేష్‌ను పరామర్శించిన శివసేనా రెడ్డి

**భువనగిరి, మే16 (జనం సాక్షి)** పార్టీ కోసం కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అన్నివిధాలుగా అండగా నిలుస్తామని వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనా రెడ్డి అన్నారు. పట్టణంలోని హుస్సేనాబాద్‌లో యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా, శనివారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని పరామర్శించారు. ఈ సందర్భంగా నరేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. అనంతరం శివసేనా రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను నాయకత్వం గుర్తుంచు కుంటుందని, అవసరమైన సమయంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీకి బలమని, వారి సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తుమ్మేటి పాండు, యువజన కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, హరినాథ్, ఎనగండ్ల సుధాకర్, ముచ్చాల మనోజ్, చేగూరి బాలు, సునీల్, పాండాల శరత్, బొల్లేపల్లి జానకిరామ్, రామ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రంలో అడ్డగోలు దోపిడీ ఒకే రైతుకు రూ.12,976 నామం

**ట్రక్కు షీటు ఒకలా కొనుగోలు రసీదు మరోలా**

**నిలదీస్తే బస్తాకు కిలో కట్టింగ్ అంటూ నిర్వాహకుల బరితెగింపు సమాధానం**

**తప్పు బయటపడుతుందనే భయంతో రైతును ఓటీపీ కూడా అడగలేని తిప్పర్తి PACS నిర్వాహకులు**

**కన్నీరు మున్నీరవుతున్న అన్నదాత మాడుగులపల్లి మండలం ఇందుగులలో అక్రమాల పర్వం**

**మాడుగులపల్లి, మే 16( జనంసాక్షి):** అన్నదాతను ఆదుకోవాల్సిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొందరు నిర్వాహకుల అక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయి క్వింటాలుకు పైసా కోత పెట్టకూడదన్న ప్రభుత్వ, ఉన్నతాధికారుల ఆదేశాలను మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో ఏర్పాటు చేసిన తిప్పర్తి పిఏసిఎస్ (ఖంఅూ) కొనుగోలు కేంద్రం నిర్వాహకులు బేఖాతరు చేస్తున్నారు తరుగు పేరిట రైతుల శ్రమను నిలువునా దోచుకుంటున్నారు తాజాగా ఈ కేంద్రంలో ఒక రైతుకు జరిగిన అన్యాయం క్షేత్రస్థాయిలో జరుగుతున్న దోపిడీకి అద్దం పడుతోంది.

**రెండు రసీదులు భారీ తేడాలు**

బాధిత రైతు కథనం ప్రకారం ఇందుగుల కొనుగోలు కేంద్రంలో ఒక రైతుకు చెందిన 425 బస్తాల ధాన్యాన్ని నిర్వాహకులు కాంటా పెట్టారు అనంతరం లారీ ఎక్కించే సమయంలో లారీ డ్రైవర్ వద్ద ఉండే ట్రక్కు షీటు లో ఒక రకమైన బరువును నమోదు చేసిన నిర్వాహకులు, రైతు చేతికి ఇచ్చిన కొనుగోలు రసీదు (ఖబీతీఇఞ్రజీబవ ఖీవఇవతిజూబి) లో మాత్రం భారీగా బరువు తగ్గించి రాశారు ధాన్యం మిల్లుకు చేరిన తర్వాత ఈ రెండు రసీదులను చూసుకున్న సదరు రైతు నివ్వెరపోయాడు ఒక్క 425 బస్తాల ధాన్యంపైనే ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం రైతుకు ఏకంగా రూ. 12,976 మేర నిలువునా నష్టం వాటిల్లింది చెమటోడ్చి పండించిన పంటకు కళ్ల ముందే ఇంత పెద్ద మొత్తంలో నామం పెట్టడంతో ఆ రైతు కన్నీరు మున్నీరవుతున్నాడు





నిలదీస్తే కిలో కట్టింగ్ అంటూ సమాధానం

రసీదుల్లో ఉన్న తేడాలపై బాధితుడు, స్థానిక రైతులు కలిసి కొనుగోలు కేంద్రం నిర్వాహకులను నిలదీయగా, వారు ఇచ్చిన సమాధానం విని గ్రామస్థులు షాక్‌కు గురయ్యారు మేము బస్తాకు కిలో చొప్పున కట్టింగ్ (కోత) విధిస్తాం ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ నిర్వాహకులు బహిరం గంగా, బాధ్యతా రహితంగా సమాధానం ఇవ్వడం వారి బరితెగింపునకు అద్దం పడుతోంది ఎవరి అండ చూసుకుని నిర్వాహకులు ఇంతగా రెచ్చిపోతున్నారని, ప్రభుత్వ నిబంధనలు వీరికి వర్తించవా అని రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది

**ప్రశ్నించినందుకు ఓటిపి ) ఆపేశారు**

ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయి, రైతు ఖాతాలో డబ్బులు జమ కావడానికి ఆన్‌లైన్ సిస్టమ్‌లో నమోదు చేసేందుకు రైతు మొబైల్‌కు వచ్చే ఓటిపి (ాఖ) ని నిర్వాహకులు అడగాల్సి ఉంటుంది కానీ, రసీదుల్లో జరిగిన అక్రమాలను, తరుగు పేరిట జరిగిన దోపిడీని సదరు రైతు నిలదీయడంతో తిప్పర్తి పిఏసిఎస్ నిర్వాహకులు సమాధానం చెప్పలేక నీళ్లు నములుతున్నారు తమ తప్పు ఎక్కడ పూర్తిగా బయటపడుతుందోననే భయంతో, ఇప్పటివరకు సదరు రైతును ఓటిపి అడగలేని స్థితిలో నిర్వాహకులు ఉండిపోయారు దీన్నిబట్టే అక్కడ ఎంత పెద్ద అక్రమం జరిగిందో అర్థమవుతోందని, ప్రశ్నించినందుకు రైతుకు డబ్బులు పడకుండా కావాలనే కాలయాపన చేస్తూ వేధిస్తున్నారని స్థానికులు మండి పడుతున్నారు.

**కలెక్టర్ గారు విచారణ జరిపించండి**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరిట దోపిడీ జరిగితే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్, సివిల్ సప్లైస్ అధికారులు చెబుతున్న మాటలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని రైతులు మండిపడుతున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఇందుగుల కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు ట్రక్కు షీటు ప్రకారం అసలైన బరువును లెక్కగట్టి, రైతుకు జరిగిన రూ. 12,976 నష్టాన్ని భర్తీ చేయాలని, బాధ్యులైన నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇందుగుల గ్రామ రైతులు గట్టిగా కోరుతున్నారు.



# ఇంధన ధరల పెంపుపై మాస్ లైన్ నిరసన

కారేపల్లి,మే16(జనంసాక్షి) :
పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో శనివారం కారేపల్లి మండలం పోలంపల్లిలో కేంద్రప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాస్ లైన్ ఖమ్మం డివిజన్ నాయకులు గుగులోతు తేజ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల అనంతరం పెట్రోలియం ధరలు పెంచటం దేశ ప్రజలను మోసం చేయటమేనన్నారు. ఇంధన ధరల పెంచటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై ప్రత్యక్షంగా పరోక్షంగా తీవ్ర ఆర్థిక భారం పడుతుందని నిత్యావసర వస్తువులు, కూరగాయలు, బస్ ఛార్జీలు, ఆటో సేవల ధరలు పెరగనున్నాయన్నారు. బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజల కంటే కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన ఇంధన ధరల తగ్గించాలని లేదంటే ప్రజల అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు పులకాని సత్తిరెడ్డి, రావుల నాగేశ్వరావు, ధరావత్ సక్రు నాయక్, గుగులోతు రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై భారాలు బీజేపీ ప్రభుత్వం

## కాంగ్రెస్ నేత తలారి చంద్రప్రకాశ్

కారేపల్లి,మే16(జనంసాక్షి) :



బీజేపీ పాలన ప్రజలపై భారాలు, ప్రజల మధ్య విద్వేషాలు పెంచటం తప్ప దేశానికి చేసింది శూన్యమని సింగరేణి మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ విమర్శించారు. శనివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తప్పు నిర్ణయాలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలను వాయిదాల పద్దతిలో పెంచటానికి మోడీ ప్రభుత్వం పూనుకుందన్నారు. ఇప్పటికే రూ.3.50 భారం వేసిన మోడీ రానున్న రోజుల్లో మరింత పెంచటానికి సిద్ధమవుతోందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియటంతోనే ప్రజల నుంచి వసూళ్ల దందా ప్రారంభించిందని ఆరోపించారు. సామాన్య ప్రజలకు భారంగా మారే నిర్ణయాలు తీసుకుంటే కాంగ్రెస్ చూస్తు ఊరుకోదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# 2028లో బీసీలదే అధికారం

**సూర్యాపేట (జనంసాక్షి):** 2028లో బీసీలు తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయమని, తెలంగాణ గడ్డ బీసీలకు అడ్డాగా మారిందని ఈ సునామీని ఎవరు ఆపలేరని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ సమాజంలో రాజకీయ చైతన్యం పెరిగిందని చెప్పారు.పిడికెడు శాతం ఉన్న వారి పాలన ఇంకెన్నాళ్లని ప్రశ్నించారు.2028 ఎన్నికల్లో రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు.సింహభాగం ఉన్న బీసీలను పాలకులుగా కాకుండా జెండాలు మోసేవారిగా, ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారని అన్నారు.జూలై 12న హైదరాబాదులో బీసీల రాజకీయ ప్లీనరీ, ఆగష్టు 7న జాతీయ ఓబీసీ సమావేశం, సెప్టెంబర్ లో బీసీల రాజ్యాధికార రథయాత్ర రాష్ట్రవ్యాప్తంగా మూడు నెలలు పల్లె నుంచి పట్టణం వరకు బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. డిసెంబర్ నెలలో హైదరాబాదులో 10 లక్షల మందితో రాజకీయ యుద్ధభేరిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తా చాటారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర మల్సూర్ గౌడ్, బీసీ ఐకాస చైర్మన్ జాజుల లింగం గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఉప్పల మధు యాదవ్,బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బెల్లంకొండ రామమూర్తి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, బీసీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ సైదులు, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల దేవరాజు యాదవ్, అసోసియేటెడ్ అధ్యక్షులు మామిడి శ్రీనివాస్ యాదవ్, గౌరవ అధ్యక్షులు పోతురాజు నరసయ్య, జిల్లా కన్వీనర్ సూర్య గౌడ్, రాచకొండ సురేష్ గౌడ్, బైరు విజయకృష్ణ,తండు అంజయ్య, అబ్బగాని వెంకటయ్య, పిల్లుట్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## మలిదశ తెలంగాణ ఉద్యమకారుల

# కమిటీ ఏర్పాటు స్వాగతార్హం

### ఉద్యమకారులకు ప్రభుత్వం హామీలు నెరవేర్చాలి

### ఆలేరు తెలంగాణ ఉద్యమకారుల వేదిక

జనం సాక్షి /ఆలేరు ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాడిన మలిదశ తెలంగాణ ఉద్యమకారులను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడాన్ని ఆలేరు తెలంగాణ ఉద్యమకారుల వేదిక నాయకులు స్వాగతించారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో వేదిక కన్వీనర్లు మరియు నాయకులు ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేదిక కన్వీనర్ మొరిగాడి వెంకటేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. అలాంటి మలిదశ ఉద్యమకారుల సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయడం సానుకూల నిర్ణయమన్నారు. ఉద్యమకారులు ఇక్కిరి శ్రీనివాస్, ఆడెపు బాలస్వామి, పిక్క శ్రీనివాస్, పసునూరి వీరేశం, ఎలగందుల సురేష్, కుడికాల భాను ప్రసాద్, ఎలుగల హరికృష్ణ, అరిగే చంద్రశేఖర్, నారా నవీన్ తదితరులు మాట్లాడుతూ, మలిదశ ఉద్యమకారులను పూర్తిస్థాయిలో గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమ సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రతి గుర్తింపు పొందిన ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్య సేవల కోసం హెల్త్ కార్డు, తెలంగాణ సమరయోధుని గుర్తింపు కార్డు అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఆత్మ రక్షణకు కరాటే

## కరాటే శిక్షణ ప్రారంభించిన సర్పంచ్ వీరప్రతాఫ్

కారేపల్లి,మే16(జనంసాక్షి) :
సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్(టోనీ) ఆధ్వర్యంలో కారేపల్లిలో శనివారం చిన్నారులకు కరాటే శిక్షణ ను ప్రారంభమైనాయి. శిక్షణను సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలు,యువతలో ఆత్మరక్షణ, క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని గ్రామానికి చెందిన బాలబాలికలు, యువతకు ఈ శిక్షణ ప్రారంభించటం జరిగిందన్నారు. కరాటేతో పిల్లలలో ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయన్నారు. శిక్షణ అనంతరం పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు రావుల రాజశేఖర్, సరోజ, సిబ్బంది పాల్గొన్నారు.



# లారీ యజమానుల నిరసనలో అపశృతి

◆ పురుగుమందుతో ఓ యజమాని ఆత్మహత్యాయత్నం ◆ అడ్డుకోబోయిన ఎస్సై రాజేందర్ కళ్ళల్లో పడిన పురుగుమందు







**టేకులపల్లి, మే 16 (జనంసాక్షి):** బొగ్గు రవాణా విషయంలో 12,14 టైర్ల లారీల యజమానులు లోడింగ్ ప్రక్రియలో అన్యాయం జరుగుతుందని, ఈఎంఐలు కట్టలేని స్థితిలోకి వెళ్ళామని కోయగూడెం ఓసి సమీపంలోని చుక్కాల బోడు వద్దగల లారీ యజమానుల సంఘం కార్యాలయం వద్ద శనివారం నిరసనతో ఆందోళనకు దిగారు. దీంతో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్ లు సమాచారం మేరకు హుటా హుటిన నిరసన చేస్తున్న లారీ అసోసియేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. లారీ యజ మానులు లోడింగ్ ప్రక్రియలో జరుగుతున్న అన్యాయాన్ని పోలీసులకు వివరించారు. బొగ్గు రవాణా అడ్డుకోవద్దని, మీ సమస్యలు ఏమైనా ఉంటే పోలీస్ స్టేషన్కు వచ్చి పరిష్కరించుకోవాలని పోలీసులు తెలిపారు. దీంతో ఓ లారీ యజమాని పురుగు మందు తో ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో వెంటనే ఎస్ఐ అడ్డుకున్నారు. దీంతో పురుగుమందు ఎస్ఐ కళ్ళల్లో పడటంతో వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఇల్లందు కు చెందిన ఓ లారీ యజమానికి 16 టైర్లు గలిగిన లారీలకు రోజుకు రెండుసార్లు లోడింగ్ చేస్తున్నారని, తమ లారీలకు రెండు మూడు రోజులకు ఒకసారి కూడా లోడింగ్ జరగడం లేదని ఆవేదనతో తెలిపారు. దీంతో ఎస్ఐ ఆందోళన విరమించు కోవాలని, పోలీస్ స్టేషన్కు వచ్చి పరిష్కరించు కోవాలని తెలపడంతో గుగులోతు రవి అనే లారీ యజమాని పురుగు మందు డబ్బా ఓపెన్ చేసి తాగే ప్రయత్నం చేస్తుండగా ఎస్సై రాజేందర్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఎస్సై రాజేందర్ కళ్ళల్లో పురుగుమందు పడింది. కళ్ళు మంటగెత్తడంతో సిబ్బంది వెంటనే వాటర్ బాటిల్ తీసుకొచ్చి కళ్ళు కడిగే ప్రయత్నం చేశారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితల గని నుంచి నవభరత్, బీపీఎల్ కు బొగ్గు రవాణా చేస్తున్న 12, 14 టైర్ల లారీ ఓనర్లు 16 టైర్ల లారీల వల్ల తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టేకులపల్లి మండలంలోని చుక్కలబోడు సమీపంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద 12, 14 టైర్ల లారీల ఓనర్లు లారీలు నిలిపి శనివారం నిరసన వ్యక్తం చేయబోతుండగా.. టేకులపల్లి ఎస్సై ఏ.రాజేందర్ అడ్డుకునే ప్రయత్నం చేశాడు. దీంతో లారీ ఓనర్ గుగులోతు రవి ఒక్కసారిగా పురుగుల మందు తాగబోయాడు. ఈ క్రమంలో టేకులపల్లి ఎస్సై, లారీ ఓనర్ పై పురుగుల మందు పడింది. ఈ సందర్భంగా లారీ ఓనర్లు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే 12, 14 టైర్ల లారీలను మాత్రమే నవభరత్, బీపీఎల్ కు వెళ్లే విధంగా చూడాలన్నారు. 16 టైర్ల బండ్లు వస్తే ఎక్కువ టన్నుల బొగ్గు వారికి లోడ్ అవుతుందని, తద్వారా తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 16 టైర్ల లారీల ద్వారా సవభరత్, బిపిఎల్కు బొగ్గు లోడ్ ఇస్తే తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, లారీలకు ఈఎంఐ కట్టే పరిస్థితి కూడా ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. 16 టైర్ల బండ్లను ఇల్లెందుకు చెందిన చిట్టి బాబు కాంట్రాక్టర్ తీసుకురావడంతో తమకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. చిన్న బండ్ల లారీల ఓనర్లకు ఉరితాడు అవుతుందని, కుటుంబాలు ఇబ్బందుల పాలవుతామన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

## గంజాయి సేవిస్తూ పోలీసులకు పట్టుబడిన యువకులు



**భద్రాచలం మే 16 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం పట్టణంలో గంజాయి సేవిస్తూ నలుగురు యువకులు పోలీసులకు పట్టుబడ్డారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో భద్రాచలం పట్టణంలో గంజాయి అక్రమ రవాణా, గంజాయి సరఫరా చేసే వ్యక్తులపై, సేవించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం భద్రాచలం పట్టణంలో గంజాయి టెస్టింగ్ కిట్స్ ద్వారా చేపట్టిన తనిఖీలలో నలుగురు యువకులకు పాజిటివ్ రాగా వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భద్రాచలం పట్టణంలో గల దక్షత సొసైటీ జిల్లా మత్తు పదార్థాల వ్యసన పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందని సీఐ తెలిపారు. ఇకపై భద్రాచలం పట్టణంలో విస్తృతంగా మత్తుపదార్థాలు సేవించే వారిపై గంజాయి కిట్స్ ద్వారా తనిఖీలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఎవరైనా గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కూడా వెల్లడించారు. మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.



## నీటి సంరక్షణ మన అందరి బాధ్యత

**కనగల్లు, మే 16 (జనం సాక్షి)**

నీటి సంరక్షణ మన అందరి బాధ్యతని ఏపీవో భీమనపల్లి సుధాకర్ అన్నారు. జలసంచాయి జన్ భగీ దారి కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని జీ ఎడవల్లి, పొనుగోడు, రేగట్టె గ్రామాలను నీటిని సంరక్షించుకుంటే జరిగే ప్రయోజనాల గురించి కళా జాతర ను నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీవో సుధాకర్ మాట్లాడుతూ జల శక్తి అభియాన్ ద్వారా వర్షపు నీటిని ఒడిసి పడదాం నీటి ఎద్దడి లేకుండా నివారిద్దామని పేర్కొన్నారు. జలసంచాయి జన్ భగీరథి లో వర్షపు నీటిని పొదుపు, నీటి సంరక్షణ గుంటలు, కమ్యూనిటీ సోప్ ఇట్, ఇంకుడు గుంతలు, కందకాలు, పురాతన బావులలో పూడికతీత, ఊట కుంటలు, చెరువులలో మట్టిని వెలికితీత లాంటి పనులను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టి భూగర్భ జలాలను పెంపొందించి భవిష్యత్తు తరాలకు బాటలు వేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు లు పుల్లకరం అండాల వెంకటేశం, పరసనబోయిన వెంకటేశం, భారత కవిత వెంకటేశం, ఉప సర్పంచులు మార్గం సత్యనారాయణ, దో టి. వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు రాధిక, షేక్ కాసిం, నరేష్, టి ఏ యాదయ్య, ఎఫ్ఏలు పులకరం శ్రీను, డి వెంకటేశం, సిసి విజయ, వార్డు సభ్యులు, కళాజాత బృందాలు, ప్రజలు పాల్గొన్నారు.

## మర్రిగూడ ఎస్సీ కాలనీకి
# డ్రైనేజీ కష్టాలు తీరాయి..

శాశ్వత పరిష్కారం చూపిన సర్పంచ్ శిరీషలోకేష్ గౌడ్

ముత్యాలమ్మ గుడి నుండి రైతు వేదిక వరకు యూజీడీ పూర్తి..

గ్రామం మొత్తం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తెస్తామన్న సర్పంచ్



**మర్రిగూడ, మే 16 (జనంసాక్షి)**

మర్రిగూడ మండల కేంద్రంలోని 2, 3వ వార్డుల పరిధిలోగల ఎస్సీ కాలనీలో ఏళ్ల తరబడి పీడిస్తున్న డ్రైనేజీ సమస్యకు సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ శాశ్వత పరిష్కారం చూపించారు. ఎస్సీ కాలనీలో కొన్నేళ్లుగా మురుగు కాల్వలు సరిగా లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు, వర్షాకాలంలో వరద నీరు రోడ్లపైకి వచ్చి చేరుతుండేది. దీంతో తీవ్ర అపరిశుభ్రత నెలకొని కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను గుర్తించిన సర్పంచ్ శిరీషలోకేష్ గౌడ్ మొదటి విడతలో భాగంగా ముత్యాలమ్మ గుడి నుండి రైతు వేదిక వరకు నూతన భూగర్భ మురుగు నీటి కాలువను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించారు. దీంతో కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగిపోయాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. "మునుముందు మర్రిగూడ గ్రామ పంచాయతీలో ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా తొలగించి, గ్రామ పంచాయతీ పరిధి మొత్తం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ తెచ్చే విధంగా కృషి చేస్తాను" అని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కాలనీ వాసులు పాల్గొని సర్పంచ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పొదుపు పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

పేదలపై భారం పెంచి కార్పొరేట్లకు మేలు చేస్తోంది

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు




**భువనగిరి, మే 16 (జనంసాక్షి)**

పొదుపు పేరుతో ప్రజలపై భారాలు మోపుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలను మోసం చేస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజలకు సౌకర్యాలు తగ్గించుకోవాలని సూచించే ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ పర్యటనల్లో మునిగిపోయారని ఎద్దేవా చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి సుందరయ్య భవన్‌లో జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వెంకట్రాములు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్నా పేదలు మరింత పేదలవుతుండగా, ధనికులు మరింత సంపన్నులవుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల కారణంగా గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులు, చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని విమర్శించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే విధంగా మార్పులు తీసుకువచ్చారని ఆరోపించారు. దేశంలో పెరుగుతున్న కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ కారణంగా రిజర్వేషన్లు నిర్వీర్యమవుతూ పేదలకు లభించే కొద్దిపాటి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా దూరమవుతున్నాయని అన్నారు. వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులతో వ్యవసాయ కూలీలు వ్యవసాయేతర కార్మికులుగా మారుతున్న నేపథ్యంలో వారందరికీ ఉపాధి భద్రత కల్పించే సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో భూ పంపిణీ, ఉపాధి రక్షణ, పేదల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభలను రామన్నపేట మండల కేంద్రంలో మే 18, 19 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 18న భారీ బహిరంగ సభ, 19న ప్రతినిధుల మహాసభ నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాలకు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి. జహంగీర్‌తో పాటు పలు ప్రజా సంఘాల నాయకులు హాజరవుతారని వెల్లడించారు. వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, గుంటూరు శ్రీనివాస్ చారి, సల్లూరి కుమార్, కూకుట్ల చుక్కాకుమారి, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, బోయ యాదయ్య, చింతకాయల నరసింహ, కొండాపురం యాదగిరి, శ్రీనివాసరావు, రాపోతు పద్మ, మానే సాలయ్య, బొల్లేపల్లి కిషన్, ఎర్ర ఊషయ్య తదితరులు పాల్గొన్నారు.